


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 28, జులై 2024 16 పేజీలు

## తల్లిని చంపిన తనయుడు

2వ పేజీలో...




భద్రాద్రి వద్ద గోదావరి..

# ఉగ్రరూపం

మూడవ ప్రమాద హెచ్చరిక జారీ

జలదిగ్బంధంలో భద్రాచలం ఏజెన్సీ

రాకపోకలకు అంతరాయం

తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

వరద పరిస్థితిని పరిశీలించిన మంత్రి తుమ్మల

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం ఏజెన్సీలో గోదావరి ఉగ్రరూపం దాల్చింది. మూడవ ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహిస్తుంది. గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. శనివారం ఉదయం 6 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి 50.9 అడుగుల వద్ద ఉంది. మధ్యాహ్నం 12 గంటలకు 52.1 అడుగు పెరిగింది. సాయంత్రం 4 గంటలకు గోదావరి 53 అడుగులు చేరడంతో మూడవ ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేశారు. ఇది క్రమేపీ




## యుద్ధ ప్రాతిపదికన లింక్ కెనాల్ పనులు

ఆగష్టులో సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి సన్నాహాలు

సీతారామ లింక్ కెనాల్ పనులను పరిశీలించిన మంత్రి

పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించిన తుమ్మల




డిగ్రీ విద్యార్థిపై ఇంటర్ విద్యార్థుల మూకుమ్మడి దాడి

విద్యార్థి మృతి

2లో...






# భద్రాద్రి వద్ద గోదావరి ఉగ్రరూపం

**(మొదటి పేజీ తరువాయి..)**



పెరుగుతూ వచ్చిరాత్రి 7 గంటలకు 53.6 అడుగులకు చేరుకుంది. గోదావరి ఉగ్రరూపం దాల్చిన నేపథ్యంలో భద్రాచలం స్నానఘట్టాలు నీటమునిగాయి. కళ్యాణకట్ట చుట్టూ వరద నీరు చేరింది. భద్రాచలం పట్టణంలోని లోతట్టు ప్రాంత కాలనీవాసులను అధికారులను పునరావాస ప్రాంతాలకు తరలించారు. ఇదిలా ఉండగా భద్రాచలం పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న ఎటపాక ప్రధాన రహదారిపై కూడా వరద నీరు చేరింది. దుమ్ముగూడెం మండలం తూరుబాక, బుర్రవేముల, పర్ణశాల ప్రధాన రహదారిపైకి వరద నీరు చేరుకోవడంతో భద్రాచలం - దుమ్ముగూడెం - చర్ల తదితర మండలాలకు రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. దీంతో ఆయా మండలాల ప్రజలు సమీప అటవీ ప్రాంతాల గుండా గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. బూర్గంపహాడ్ మండలం సారపాక, నాగినేనిప్రోలు మధ్య ప్రధాన రహదారిపైకి వరద నీరు చేరుకుంది. దీంతో సారపాక, బూర్గంపహాడ్ మధ్య రాకపోకలు స్థంభించాయి. అదేవిధంగా బూర్గంపహాడ్ - కుక్కునూరు మధ్య పలు చోట్ల రహదారిపైకి వరద నీరు రావడంతో ఆయా మార్గాల గుండా రాకపోకలు స్థంభించాయి. ఇదిలా ఉండగా భద్రాచలంకు సమీపంలో ఉన్న నెల్లిపాక సమీపంలో ప్రధాన రహదారిపైకి వరద నీరు చేరుకోవడంతో తెలంగాణ - ఆంధ్ర మధ్య రాకపోకలు ఆగిపోయాయి. కుయ్యుగూరు, కళ్ళేరు మధ్య రహదారిపైకి వరద నీరు చేరుకోవడంతో తెలంగాణ - ఆంధ్ర - ఒడిస్సా మధ్య రాకపోకలు స్థంభించాయి. చింతూరు మండలం చట్టి వద్ద కూడా రహదారిపైకి వరద నీరు చేరుకోవడంతో ఆంధ్ర, తెలంగాణ మధ్య రాకపోకలు ఆగిపోయాయి. కూనవరం, వీ.ఆర్.పురం తదితర మండలాలకు రాకపోకలు సాగలేదు. ఇలా భద్రాచలం ఏజెన్సీతో పాటు సమీప ఆంధ్ర, ఛత్తీస్‌ఘడ్, తెలంగాణ తదితర సరిహద్దు రాష్ట్రాల్లో పలు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజల రాకపోకలు నిలిచిపోవడంతో అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ప్రజలు ఎక్కడిక్కడ ఆగిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టులోకి వరద నీరు భారీగా చేరుకుంది. దీంతో శనివారం ప్రాజెక్టు అధికారులు 25 గేట్ల ఎత్తి 1,25,381 క్యూసెక్కుల వరద నీటిని దిగువ భాగానికి విడిచిపెట్టారు. దీంతో చర్ల మండలం తాలిపేరులో లెవెల్ చప్టా నీట మునిగింది. దుమ్ముగూడెం, చర్ల, తదితర మండలాల్లోని గోదావరి ప్రభావిత ప్రాంత ప్రజలను ఆయా అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. అయితే భద్రాచలం ఏజెన్సీకు ఎగువన ఉన్న కాళేశ్వరం, ఏటూరునాగారం, పేరూరు వద్ద గోదావరి తగ్గుముఖం పట్టినట్లు తెలుస్తోంది. శనివారం రాత్రికి 54 అడుగులకు పైగా వరద నీరు చేరే అవకాశం ఉందని, మరోవైపు సీడబ్ల్యూసీ పేర్కొంది. ఇదిలా ఉండగా గోదావరి ఉగ్రరూపం దాల్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం అయింది. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం సాయంత్రం హుటాహుటిన భద్రాచలం చేరుకున్నారు. గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం జిల్లా అధికార యంత్రాంగంతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంకలు దాటవద్దని మంత్రి సూచించారు. వరదలను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఎవ్వరూ ఆందోళన చెందవద్దని అన్నారు.

# తల్లిని చంపిన తనయుడు

**- ఉరేసుకొని తానూ ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు**

**- విచారణ చేపట్టిన డీఎస్పీ, త్రీటౌన్ సీఐ**







**కొత్తగూడెం క్రైం, జూలై 27 - ప్రభాతవార్త:** "గత ఏడాది నుంచి అనారోగ్య సమస్యతో బాధపడుతున్న యువకుడు తనకు సర్జరీ చేసే సమయంలో ఏదైనా అనుకోని సంఘటన జరిగితే తన తర్వాత తల్లిని ఎవరు చూసుకుంటారని మనోవేదనకు గురైన యువకుడు... తన తల్లి ఆరోగ్య పరిస్థితిని మనసులో ఉంచుకొని ఉంటే నేనూ... నా తల్లి ఉండాలి... లేకపోతే ఇద్దరం పోవాలి అని నిర్ణయించుకొని... నిద్రలో ఉన్న తల్లిని హత్య చేసిన తర్వాత తాను కూడా ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.." నవమాసాలు కనిపెంచిన తల్లిని ఒంటరిగా వదిలి వెళ్లాలంటే మనస్సొప్పుకోక... తాను ఆరోగ్యంగా ఉన్నప్పుడే తన తల్లిని ఎవరూ చూడటం లేదని, ఒకవేళ తనకేమైనా అయితే ఎవరు చూస్తారని ఎప్పుడు దిగాలు పడేవాడు. తన తల్లిని ఎలా అనాథగా వదిలి ఈ లోకం నుంచి వెళ్లిపోవాలి... ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే తల్లిని కూడా వెంట తీసుకెళ్లాలని దృడంగా అనుకొని ఉంటాడు ఆ కొడుకు. అందుకే ఒక్కక్షణం కసాయిగా మారాడు. అసలు తాను ఏం చేస్తున్నాడో కూడా తెలియని పరిస్థితికి వచ్చేశాడు.... తల్లికంటే ముందు తాను చనిపోతే ఎలా అనుకున్నాడో ఏమో కానీ... నిద్రలోనే తల్లిని చంపేసి... ఆ తర్వాత తాను కూడా బలవన్మరణానికి పాల్ప డ్డాడు. ఇదంతా శుక్రవారం రాత్రి చోటు చేసుకు ంది. శనివారం తెల్లవారు జామున ఇది చూసిన వారంతా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు... ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి...

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని బూడిదగడ్డకు చెందిన తులజా కుమారి పాసీ (55) గత ఐదేళ్లుగా మతిస్థిమితం సరిగా లేక బాధపడుతున్నాడు. ఆమె కుమారుడు వినయ్‌కుమార్ పాసి (28) తల్లి వద్దనే ఉంటూ తల్లిని చూసుకుంటున్నాడు. అయితే గత ఏడాది నుంచి వినయ్‌కుమార్ పాసి అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడు. ఈ నేపధ్యంలో వినయ్‌కుమార్‌కు చిన్న సర్జరీ చేస్తే ఆరోగ్యం బాగుపడుతుందని డాక్టర్లు చెప్పగా మృతుడు ఆ మాటలు విన్నాడు. అప్పటి నుంచి సర్జరీ చేస్తే తాను బ్రతుకుతానో, చస్తానో తెలియదు కానీ ఒకవేళ చచ్చిపోతే నా తల్లిని ఎవరు చూసుకుంటారని ఎన్నో రోజులుగా మనోవేదన చెందుతున్నాడు. అయితే గత రెండు మూడు రోజులుగా బస్తీలోని వారితో ఒక వేళ తనకు ఏమైనా జరిగితే తన తల్లిని ఎవరు చూసుకుంటారని, ఉంటే ఇద్దరం ఉండాలని, లేకపోతే ఇద్దరు పోవాలని చెప్తు ఉండేవాడు. ఈ నేపద్యంలోనే శుక్రవారం రాత్రి తల్లిని హతమార్చి తాను ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటనపై డీఎస్పీ రెహమాన్, త్రీటౌన్ సీఐలు అక్కడికి చేరుకొని విచారణ చేపట్టారు. మృతుడి అక్కడ హారతి పాసి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గోదావరి ముంపు నుంచి రక్షణకు శాశ్వత పరిష్కారం చూపాలి

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** పట్టణంలో కరకట్ట ఎటపాక భూభాగంలో స్లూయిస్‌లు లీక్ కావడంతో, వర్షపునీరు బ్యాక్ వాటర్‌తో భద్రాచలం పట్టణంలోని ఏఎంసీ కాలనీ, అశోక్‌నగర్, కొత్త కాలనీలు ముంపుకు గురికావడంతో ముంపుకు గురైన ఏఎంసీ కాలనీలో ప్రజలను అధికారులతో మాట్లాడి పునరావాస కేంద్రాలకు వరద ముంపు బాధితులకు అండగా సీపీయం నాయకులు, కార్యకర్తలు వరద సహాయక చర్యల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బీ.నర్సా రెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు మాట్లాడుతూ .. గోదావరి వరద ముంపు నుంచి భద్రాచలం పట్టణ రక్షణకు శాశ్వత ప్రతిపదికన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. గత రాత్రి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో వచ్చిన వర్షపు వరద నీటితో పాటు కరకట్ట, ఎటపాక భూభాగంలోని స్లూయిస్‌లు లీక్ కావడంతో గోదావరి వరద నీరు పట్టణంలోకి ప్రవేశించి కాలనీలు ముంపుకు గురికావడం జరిగిందని అన్నారు. తక్షణమే జిల్లా అధికారులు ఆంధ్ర ప్రాంత అధికారులతో చర్చించి కరకట్ట ప్రాంతం ఆంధ్ర భూభాగంలోని స్లూయిస్‌లు లీక్ కాకుండా వెంటనే చర్యలు చేపట్టేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. వరద బాధితులకు పునరావాస కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించాలని, ముంపుకు గురైన కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు వై.వెంకటరామారావు, పీ.సంతోష్‌కుమార్, స్థానిక నాయకులు యూ.జ్యోతి, సత్యవతి, నరసింహారావు, సీత, గోవర్ధన్, ఝాన్సీ, సరోజిని, పూర్ణ, రాము తదితరులు ఉన్నారు.





# డిగ్రీ విద్యార్థిపై ఇంటర్ విద్యార్థుల మూకుమ్మడి దాడి

**ఆస్పత్రిలో చికిత్స పొందుతూ విద్యార్థి మృతి**

**పాతకక్షలే హత్యకు కారణమా.?**

**- కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**పాల్వంచ రూరల్, జూలై 27 - ప్రభాతవార్త:** పాతకక్షలో మనసులో పెట్టుకున్న విద్యార్థులు ఒక్కసారిగా మూకుమ్మడిగా దాడికి పాల్పడ్డారు. ఒకరిద్దరి నుంచి అయితే తప్పించుకోవచ్చు కాని సుమారు ఐదుపది మంది విద్యార్థులు ఒక్కసారిగా దాడి చేయడంతో సదరు విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. అపస్మారక స్థితిలో ఉన్న విద్యార్థిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉంది... పాల్వంచ మండలం యానంబైలు గ్రామానికి చెందిన అల్లూరి విష్ణు అనే విద్యార్థికి గతంలో ఇంటర్ విద్యార్థులతో ఏం గొడవ జరిగిందో ఏమో తెలియదు కానీ శనివారం సదరు విద్యార్థులు మూకుమ్మడిగా దాడికి వచ్చారు. ఈ దాడిలో విష్ణు పరిస్థితి విషమించడంతో గమనించిన విద్యార్థులు పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించిన అనంతరం విష్ణు హృతి చెందాడు. కాగా గతంలో పాత గొడవల నేపద్యంలో ఈ హత్య జరిగినట్లుగా స్నేహితులు చెప్తున్నారు. తండ్రి రాంమూర్తి ఫిర్యాదు మేరకు పాల్వంచ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటనపై రూరల్ ఎస్సై శ్రీనివాస్‌ను వివరణ కోరగా.. పూర్తి వివరాలు ఇంకా రాలేదని, తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# 25వ డివిజన్‌లో కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టాలి

**కార్పొరేషన్ ,జులై 27, ప్రభాతవార్త:** నగరంలో 25వ డివిజన్ అద్దంకివారి విధిలో మిషన్ భగీరథ పైపులు వేయుట వలన రోడ్డు పగులగొట్టడం వలన నిత్యం ప్రయాణించే వారికి ఈ గుంతల వల్ల ప్రమాదాలు జరుగుచున్నాయని తక్షణమే కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టాలని 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు దాసరి పూర్ణచందర్ మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యకు శనివారం వినతి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోడ్డు గుంతల వల్ల వాహనదారులు, పాదచారులు యాక్సిడెంట్లకు గురవుతున్నారని, గుంతల్లో నీళ్ల నిలిచి దుర్గందంతో పాటు దోమలు, ఈగలు పోగై ఈ ప్రాంత ప్రజలు ఆనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. అదే విధంగా ఇంటినెం.7-2-259/1 గల ఇంటి దగ్గర కల్వర్టుపై గల చాంబరు లేనందున ఐరన్ చాంబర్ ఏర్పాటు చేయాలని వారు కోరారు.అదే విధంగా పలు డివిజన్లలో మురికి కాలువలపై గల చాంబర్లను బాగు చేయాలని డివిజన్ ప్రజలు, నాయకులు కోరారు.

# ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 27 :** సింగరేణి సంస్థ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన ఐఎన్‌టీయూసీ యూనియన్ గెలిచాక వాటిని అమలుచేయడం లేదన్నారు. ఎన్నికల్లో గెలిపిస్తే ఏరియాలో యాజమాన్యం చేసే ట్రాన్స్ ఫర్లను అడ్డుకుంటామని చెప్పి ఇప్పుడు ఆ విషయాన్నే మర్చిపోయిందన్నారు. కార్మికుల ప్రయోజనాల కోసం పనిచేస్తామని చెప్పి వారి ఓట్ల ద్వారా గెలిచిన సంఘాలు కార్మికుల శ్రేయస్సునే మర్చిపోయాయన్నారు. ఏఒక్క సమస్యపైన, ఇచ్చిన హామీలపైన కనీసం స్పందించకపోవడం బాధాకరమన్నారు. మణుగూరు ఏరియాలో పర్యటించిన ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనక్‌ప్రసాద్ ఎన్నికల హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన చేయలేకపోయారని తెలిపారు.

# కాంగ్రెస్ నాయకుడు జక్కంపూడి మృతి

## మూడు నెలల్లో నాలుగు సార్లు జక్కంపూడి ఇంటికి మంత్రి తుమ్మల హాజరు- దేహం వద్ద కంట నీరు పెట్టిన తుమ్మల

*తల్లాడ, జులై 27, ప్రభాతవార్త*

ఐదు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి విలక్షణమైన రాజకీయాలు చేస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆప్తులో ఒకరిగా ఉండటం వల్లే మూడు నెలల్లో నాలుగు సార్లు బిల్లుపాడు వచ్చి ఆరోగ్య క్షేమ సమాచారం తెలుసుకున్నారంటే వారిద్దరి మధ్య ఎంత సాన్నిహిత్యం ఉందో అర్థమౌతోంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దివంగత ఎన్టీఆర్, చంద్రబాబు నాయకుడు,





కేసీఆర్, రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అవినీతిలో మచ్చ లేకుండా ఎంత సమర్థవంతంగా పదవులు చేపట్టారో ఆయన్ను నమ్ముకున్న జక్కంపూడి కూడా ఏనాడూ అధికార దుర్వినియోగానికి పాల్పదకుండా ఉండటమే గాక ఏనాడూ నామినేటెడ్ పదవుల కోసం పాకులాడలేదు. తనకు అందివచ్చిన పంచాయితీ, సొసైటీ చైర్మన్లుగా ఎంపిక య్యారు తప్ప, వాటిలో కూడా జిల్లా పదవులను ఏనాడూ ఆశించలేదు. చంద్రబాబు క్యాబినేట్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తుమ్మల అప్పట్లో జిల్లా నుండి ఎవరిని నామినేటెడ్ పదవుల్లో ఎంపిక చేసినా ప్రశ్నించే నాయకుడే లేడు. ఆయన మాటే శాసనం. అలాంటి సందర్భంలో తుమ్మల చంద్రబాబుకు ఎంత నమ్మకమో తుమ్మలకు జక్కంపూడి కూడా అంతే నన్న విషయం రాజకీయాలపై అవగాహన ఉన్న ప్రతి ఒక్కరికీ తెలిసిన విషయమే. ఇద్దరి మధ్య అంత సంబంధం ఉన్న జక్కంపూడి తనకు వారసత్వంగా వచ్చిన భూములను అప్పట్లో రాజకీయాల్లో నష్టపోయి అమ్ముకున్నారే తప్ప ఒక ఎకరం కూడా కొనుగోలు చేసిన దాఖలాలు లేవు. సాధారణంగా గ్రామాల్లో వార్డు సభ్యులు, ఎంపిటిసి లేదా ఎంపిపి పదవులు దక్కించుకున్న కొందరు రాజకీయాల్లో ఖర్చు పెట్టిన డబ్బులను మూడు రెట్లు సంపాదించడం కోసం అర్రులు చాస్తున్న తరుణంలో జక్కంపూడికి ఓవ్యాధి సోకిందనే విషయం మిత్రుల ద్వారా తెలుసుకున్న మంత్రి తుమ్మల హుటాహుటిన హైద్రాబాద్ నుండి గండుగులపల్లి వస్తూ వైరా సమీపంలోకి వచ్చి జక్కంపూడికి ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో ఎస్కార్ట్‌ను పంపించి, పది నిమిషాల వ్యవధిలోనే బిల్లుపాడుకు చేరుకొని జక్కంపూడిని చూసిన వెంటనే హైద్రాబాద్ ఆసుపత్రిలోని వైద్యులతో మాట్లాడి ఫిజియోథెరపీకు ఏర్పాట్లు చేయమని ఆదేశాలు ఇచ్చిన తుమ్మలకు జక్కంపూడి కృష్ణమూర్తి కుటుంబం ఋణపడి ఉందని చెప్పవచ్చు. అయితే ఇటీవల జక్కంపూడి శరీరం వైద్యానికి సహకరించకపోవడంతో ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటుండగా శనివారం తెల్లవారుఝామున జక్కంపూడి తుది శ్వాస విడిచారు.

**కంటతడి పెట్టిన మంత్రి తుమ్మల....**

శనివారం అసెంబ్లిలో వ్యవసాయ రంగంపై ప్రధాన చర్చ జరుగుతుండగా దీనిని ప్రతిపక్ష నాయకులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని సభకు హాజరు కాగా, తుమ్మల మధ్యాహ్నం లంచ్ వరకు సభలో ఉండి, జక్కంపూడి మరణ వార్త తెలుసుకున్న తుమ్మల లంచ్ అనంతరం తన బాధ్యతను ఐటి మంత్రి డి. శ్రీధర్‌బాబుకు



అప్పగించి ఐదు దశాబ్దాల నుండి తనతో ఒక్కడిగా ఉన్న జక్కంపూడి పార్థీవదేహాన్ని సందర్శించి కన్నీంటి పర్యంతమయ్యారు. మధ్యాహ్నం గం. 12.00ల వరకు కూడా తుమ్మల వస్తారనేది ప్రశ్నార్థకంగా మారగా మూడు గంటల వ్యవధిలో హైద్రాబాద్ నుండి బిల్లుపాడుకు చేరుకుని అనుచరుడి ఋణం తీర్చుకోవడంతో మనసులో బాధ ఉన్నా అక్కడికి హాజరైన వారు మాత్రం స్నేహమంటే ఇదేరా పాటను గుర్తు చేసుకుని తుమ్మలపై ఉన్న అభిమానం చాటుకోగా తుమ్మల మాత్రం విషన్నవదనంతో అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు:కొత్వాల



*పాల్వంచ, జూలై 27 - ప్రభాతవార్త:*

తెలంగాణ బడ్జెట్‌లో రైతులతో పాటురాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరగనుందని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను హర్షిస్తూ పాల్వంచలో కాంగ్రెస్ కార్యకర్తలు సంబురాలు జరిపారు. శనివారం పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కొత్వాల పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, నూకల రంగారావు, బద్ది కిషోర్, సాదం రామకృష్ణారావు, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, కాల్వ భాస్కర్‌రావు, కాపా శ్రీనివాస్, కనగాల నారాయణరావు, కాపర్తి వెంకటాచారీ, బత్తుల వెంకటేశ్వరరావు, గంగిరెడ్డి భువన్‌సుందర్‌రెడ్డి, కందుకూరి రాము, వై. వెంకటేశ్వర్లు, చాంద్‌పాషా, చింతా నాగరాజు, పాబోలు నాగేశ్వరరావు, పులి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మోటర్లు దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తుల అరెస్టు



*ములకలపల్లి, జూలై 20 ప్రభాతవార్త:*

పొలాల్లో వ్యవసాయ మోటర్లు దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులను స్థానిక పోలీస్‌లు శనివారం అరెస్టు చేశారు. ఎస్ఐ కె రాజశేఖర్ తెలిపిన వివరా లు ఇలా ఉన్నాయి. ఎస్ఐ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కంప గూడెం క్రాస్‌రోడ్డు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో అనుమానితులుగా ఉన్న గడ్డం ప్రసాద్, కేసరి విక్రమ్, చందు, సాయి బాబు అనే నలుగురిని అదుపులోకి తీసుకొని విచారించారు. వారు ఇటీవల మండల పరిధిలోని జిన్నెలగూడెం గ్రామంలో రైతుల పొలాల్లో నాలుగు మోటర్లు దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో తెలిపారు. వారి వద్ద మూడు మోటర్లు రికవరీ చేయగా ఆ ముఠాకు సంబంధించిన ఒక వ్యక్తి పరారీలో ఉండగా వీరివద్ద మోటర్లను కీసరి ప్రసాద్ కొనుగోలు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. నిందితులను కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు తెలిపారు.

# కనీస వేతనాల సలహామండలి చైర్మన్‌కు సన్మానం

*పాల్వంచ టౌన్, జూలై 27 - ప్రభాతవార్త:*

రాష్ట్ర కనీస వేతనాల సలహామండలి చైర్మన్ జనక్ ప్రసాద్‌ను రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్‌గా నియమితులైన జనక్ ప్రసాద్‌ను ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్వాల జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావుతో పాటు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం రాత్రి కొత్తగూడెం విద్యానగర్‌లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయానికి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా కొత్తగూడెం వచ్చిన సందర్భంగా సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జాలె జాలెజానకీరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, నూకల రంగారావు, చింతా నాగరాజు, బాలినేని నాగేశ్వరరావు, వై.వెంకటేశ్వర్లు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, బాదర్ల జోషి, సోములగూడెం నాగేశ్వరరావు, కొమరాజు విజయ్, భార్గవ్‌లు పాల్గొన్నారు.




# ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

*పాల్వంచ క్రైం, జూలై 27 - ప్రభాతవార్త:*



మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయ సమీపంలో ఉన్న ఓ ఫంక్షన్ హాల్‌లో యువకుడు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెనగడప పంచాయతీ ములుగూడెం గ్రామానికి చెందిన వాడె ప్రవీణ్ (25) ఈ నెల 25వ తేదీన తన మేనమామ ఇంటికి వెళ్లి బైక్ తీసుకొని వస్తానని చెప్పి ఇంటి నుంచి బయల్దేరాడు. అయితే అతను బండి తీసుకురాకుండా ఆటో ఎక్కి ఎటో వెళ్లిపోయాడు. అప్పటి నుంచి ఇంటికి రాలేదు. అయితే ఈ నేపద్యంలో శనివారం పెద్దమ్మగుడి దగ్గరలోని ఓ ఫంక్షన్ హాల్‌లో రేకుల షెడ్డుకు టవల్‌తో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది గమనించిన పోలీసులు మృతుడి తండ్రి సమ్మయ్యకు సమాచారం ఇచ్చారు. తండ్రి ఫిర్యాదు పోలీసులు కేసు నమోదు చేశారు.

# సింగరేణి సమస్యలపై డైరెక్టర్‌కు వినతి



*రుద్రంపూర్, జూలై 27 - ప్రభాతవార్త:*

ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, మినిమం వేజ్‌అడ్వైజరీ కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో సింగరేణిలోని పలుసమస్యలు పరిష్కరించాలని సింగరేని డైరెక్టర్ (పా) ఎన్‌వీకే శ్రీనివాస్‌ను హెడ్డాఫీస్‌లో కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ మధ్య జరుగుతున్న వరుస ప్రమాదాలపై తగు రక్షణ చర్యల గురించి చర్చించి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని, ప్రమాదాలకు బాధ్యులైన వారు ఎంత పెద్దవారైనా సరే చర్యలు చేపట్టాలన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ రజాక్, పితాంబరం, వెంకటేశ్వర్లు, నాగభూణం, ఆల్బర్ట్, మండ రమేష్, గుండేటి నివాస్, వెంకటస్వామి, రాజేశ్వరరావులు పాల్గొన్నారు.

# రామయ్యను దర్శించుకున్న మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్



*రుద్రంపూర్, జూలై 27 - ప్రభాతవార్త:*

ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారిని దర్శించుకున్నారు. ఈసందర్భగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని అదే విధంగా సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు అందరూ క్షేమంగా ఉండాలని సింగరేణిలో రక్షణతో కూడిన ఉత్పత్తి సాధన జరగాలని రామయ్యను కోరుకున్నారు. ఆయన వెంట ఐఎన్‌టీయూసీ నేతలు ధర్మపురి, సమ్మయ్య, త్యాగరాజు, ఎండీ రజాక్, పీతాంబరం, జీవన్, రమేష్, గుండేటి శ్రీనివాస్, జిద్దా వెంకటేస్వామిలు పాల్గొన్నారు.




## వరద బాధితులకు పునరావాస కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



గోదావరి వరద పెరుగుతున్న సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాటు చేస్తున్న గోదావరి వరద బాధితులను తరలించిన పునరావాస కేంద్రాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వరదల వల్ల నష్టపోతున్న రైతాంగానికి ప్రభుత్వం అన్ని రకాల ఆదుకోవాలని బీఆర్ఎస్ మండల నాయకులు అకోజు సునీల్‌కుమార్ కోరారు. భద్రాచలం పట్టణంలో వరద



ప్రబావిత కాలనీలో బీఆర్ఎస్ పార్టీ, కార్యకర్తలు, నాయకులు వరద సహాయ చర్యల్లో పాల్గొని బాధితులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐనాల రామకృష్ణ, దానియేల ప్రదీప్, లక్ష్మణ్, ఒడిశా నాగరాజు, చిట్టిమల్ల అనిల్, జల్లి రామకృష్ణ, తెల్లం రాణి, యదామణి తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో రోటరీ మండేటరి ప్రోగ్రాం సందర్భంగా రోటరీ క్లబ్ భద్రాచలం అధ్యక్షుడు ధార బాలాజీరావు అధ్యక్షతన ప్రోగ్రాం చైర్మన్ డా.ముదిగొండ రామకృష్ణ ఆధ్వర్యంలో 100 మంది గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రటరి విద్యాసాగర్, కోశాధికారి శ్రీనివాస్, ప్రెసిడెంట్ ఎలెక్ట్ పలివెల రవికుమార్, మాజీ ప్రెసిడెంట్‌లు మహాలక్ష్మి, యశోద రాంబాబు, రఫీ, మధు, జకరయ్య, నాగేశ్వరరావు, మునికేశవ్, సభ్యులు వైస్ ప్రెసిడెంట్ అజీమ్, విక్టోరియా, రాజశేఖర్, చలపతి, పాషా, ప్రసన్నకుమార్, సీతారామిరెడ్డి, సాంబశివరావు, శేషుకుమార్, రామకృష్ణ, వెంకటేశ్వరరావు, బాలు మహేంద్ర, మల్లికార్జునరావు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భయపెడుతున్న గోదావరి ప్రవాహం

**-లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసిన స్థానిక అధికారులు**

**-మండలంలోని పలు ప్రధాన రహదారులపైకి చేరిన గోదావరి వరద నీరు**

**-పర్ణశాల సబ్‌స్టేషన్ వద్దకు గోదావరి బ్యాక్ వాటర్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఎగువన కురుస్తున్న భారీ వర్షాలు సమీప ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు గోదావరి ప్రజలను భయపెడుతుంది. దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల దుమ్ముగూడెం వద్ద గోదావరి నీటిమట్టం క్రమేపీ పెరిగి నది పరివాహక ప్రాంత ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంది. దుమ్ముగూడెం హెడ్‌లాక్స్ వద్ద శనివారం సాయంత్రం 27 అడుగులకు గోదావరి నీటిమట్టం చేరింది. దీంతో గోదావరి వరద భద్రాచలం - చర్ల ప్రధాన రహదారి దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక, బుర్రవేముల, పర్ణశాల తదితర గ్రామాల వద్దకు చేరింది. దీంతో భద్రాచలం - చర్లకు రాకపోకలు నిలిచిపోయాయి. రవాణా సౌకర్యం లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉండగా ... మండల పరిధిలోని గోదావరి ముంపు గ్రామాలైన సున్నంబట్టి, కాశీనగరం, పర్ణశాల, ఎల్.ఎన్.రావుపేట తదితర గ్రామాల చుట్టూ గోదావరి వరద నీరు చేరింది. సున్నంబట్టి గ్రామానికి, పర్ణశాల గ్రామానికి మండల కేంద్రంతో సంబంధాలు తెగిపోయాయి. పర్ణశాల వద్దకు ప్రధాన రహదారిపైకి నీరు చేరడంతో ఆ గ్రామ ప్రజలు బయటకు రాకపోకలు సాగించేందుకు నాటుపడవలను అధికారులు ఏర్పాట్లు చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా శుక్రవారం రాత్రి నుంచి దుమ్ముగూడెం మండల వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. భద్రాచలంలో 53 అడుగులకు గోదావరి నీటిమట్టం చేరడంతో అధికారులు మూడవ ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. మండలంలోని ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఎటువంటి విపత్తు అయినా ఎదుర్కొనేందుకు ప్రభుత్వ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని, దుమ్ముగూడెం తహసిల్దార్ మణిధర్, ఎంపీడీవో జీ.ముత్యాలరావు విలేకర్లకు తెలిపారు. ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు కూడా నది పరివాహక గ్రామాలైన కాశీనగరం, సున్నంబట్టి, పర్ణశాల, దుమ్ముగూడెం తదితర గ్రామాలను సందర్శించి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. గోదావరి వరదలు, వర్షాలతో ప్రజా జీవనం అస్తవ్యస్తంగా తయారైంది.

## సహాయ కేంద్రాన్ని సందర్శించిన డీఎం అండ్‌హెచ్‌వో

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మండల పరిధిలో గల కేజీబీవీ పాఠశాల నందు ఏర్పాటు చేసిన వరద బాధితుల సహాయ కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.ఎల్.భాస్కర్‌నాయక్ సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం బూర్గంపహాడ్ ఎస్సీ కాలనీ ఏరియాకు సంబంధించిన 3 కుటుంబాలు మొత్తం 11 మంది జనాభా పునరావాస కేంద్రంలో ఉన్నారు. ముంపు ప్రాంతానికి సంబంధించిన ప్రజలతో ఆయన మాట్లాడి పరామర్శించారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితిని సమీక్షిస్తుండాలని, 24 గంటల వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఎక్కడా కూడా ప్రాణహాని లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం.లక్ష్మిసాహితి, డీపీఎంవో శ్రీను, హెచ్‌ఐవో రవి, ఎంఎల్‌హెచ్‌పీ ప్రియాంక, ఏఎన్ఎం కే.నాగమణి, పాల్గొన్నారు.

## రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్‌ను కలిసిన ఐఎన్‌టీయూసీ

సారపాక, ప్రభాతవార్త :



శనివారం భద్రాచలం శ్రీసీతా రామ చంద్రస్వామి వారి దర్శనార్థం వచ్చిన తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్‌ను ఐఎన్‌టీయూసీ, మిత్రపక్షాల యూనియన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసారు. ఆ సంఘ ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి ఇంట్లో సమావేశమై యూనియన్ కార్యక్రమాలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు, కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ .. గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా రాష్ట్రంలోని కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలపెంచలేదని, ఈ విషయంలో వెంటనే వేతన పెంపు జీవో విడుదల చేయాలని, సారపాకలో వంద పడకల ఈఎస్ఐ ఆసుపత్రిని నిర్మించాలని కోరారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకుడు మారం వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు గోనె రామారావు, యూనియన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో బూత వైద్యుడు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



బూతవైద్యం చేస్తానని ఏజెన్సీలోని అమాయక ప్రజలను నమ్మించి వారి వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్న ఒక వ్యక్తిని దుమ్ముగూడెం పోలీసులు అదుపులోకి తీసుకుని శనివారం దుమ్ముగూడెం మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. దుమ్ముగూడెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా దమ్మపేటకు చెందిన రేపల్లి తిరుపతి అనే వ్యక్తి దుమ్ముగూడెం మండలంలో కొంతకాలంగా తిరుగుతూ అమాయక ప్రజలను నమ్మించి బూతవైద్యం చేస్తానని, మీకు బూతం పట్టిందని, అట్టి భూతాన్నితరిమికొట్టేందుకు రూ.5వేలు ఖర్చు అవుతుందని నమ్మించి, వారి వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నామని, కొన్ని రసాయనాలను వాడి ప్రజలను మోసం చేయడం ఇందులో భాగంగా పసుపుకు వాషింగ్‌సోడా కలిపి వచ్చే ఎరువు రంగు ఆసరాగా తీసుకుని, మీ ఇంట్లో బూతం ఉందని భూతం వల్ల మీకు అనారోగ్యాలు వస్తాయని, వారిని నమ్మించి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయడం ప్రారంభించారు. సంతానం లేని వారిని, అనారోగ్యంగా ఉన్న వారిని గమనించి సంతానం కలిగేలా చేస్తానని, నమ్మించి వారి నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. అతని ప్రవర్తనపై అనుమానం వచ్చిన కొంతమంది దుమ్ముగూడెం పోలీసులకు సమాచారం ఇవ్వగా అట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారించి బూత వైద్యుడిపై బైండోవర్ కేసు నమోదు చేసి దుమ్ముగూడెం మండలం మేజిస్ట్రేట్ తహసిల్దార్ ముందు శనివారం హాజరు పరిచినట్లు దుమ్ముగూడెం పోలీసులు తెలిపారు.

**-అనుమానిత వ్యక్తులపై సమాచారం ఇవ్వండి**

మండల ప్రజలు మూడ నమ్మకాలను, భూతవైద్యులను నమ్మవద్దని, అటువంటి అనుమానిత వ్యక్తులు ఎవరైన గ్రామాల్లో సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ అశోక్‌బాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## హాస్టల్స్‌లో హెల్త్‌క్యాంపులు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 27 :



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని ఎంజేపీటీబీసీ (బాలుర), టీజీటీడబ్ల్యూయు ఆర్‌జేసీ(బాలికల) హాస్టల్స్‌లో హెల్త్‌క్యాంపులు నిర్వహించారు. విద్యార్థులకు డాక్టర్ శివకుమార్ వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కాచి, చల్లార్చిన లేదా శుభ్రమైన మంచినీటిని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు రాంప్రసాద్, ఉమేష్, సుమ, సిబ్బంది వినయ్, వెంకటలక్ష్మి, సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు.

# వైద్యకళాశాలలో సీపీఆర్‌పై అవగాహన సదస్సు

## డీఎంహెచ్‌వో భాస్కర్ నాయక్

*కొత్తగూడెం, జూలై 27 - ప్రభాతవార్త:* కార్డియో పల్మనరీ రీసాసిటేషన్ (సీపీఆర్) అనేది కృత్రిమ శ్వాసలను ఇవ్వడం, ఛాతిని నొక్కడం తద్వారా గుండె శరీరంలోని మిగిలిన భాగాలకు రక్తాన్ని సరఫరా చేస్తుంది గుండె, ఊపిరితిత్తులు ఆగిపోయిన తర్వాత కూడా వ్యక్తిని సజీవంగా ఉంచడానికి సహాయపడుతుందని డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్ అన్నారు. సడన్‌కార్డియాక్ అరెస్టు అనేది గుండెలయ అపక్రమంగా మారడం కారణంగా గుండె పనితనం ఆకస్మికంగా కోల్పోవడం వల్ల శ్వాస ఆగిపోతుందని, వ్యక్తి స్పృహ కోల్పోతాడని, తక్షణ నిర్వహణ లేకపోతే ఆకస్మిక గుండెపోటు వచ్చి వ్యక్తి మరణానికి దారి తీస్తుందని అన్నారు. ఆకస్మిక కార్డియక్ అరెస్టు కోసం అత్యవసర నిర్వహణలో కార్డియో పల్మనరీ రీససిటేషన్, ఆటోమేటెడ్ ఎక్స్‌టర్నల్ డిపిబ్రిలేటర్





ఉంటాయని అన్నారు. వేగంగా సరైన వైద్య సంరక్షణ అందించడం వల్ల బ్రతికే అవకాశం సాధ్యమవుతుందని అన్నారు. సీపీఆర్ చాతి దగ్గర నొక్కడం, రెస్క్యూ శ్వాసలు ఒకదాని తర్వాత ఒకటి ఇవ్వాలని, ఇవి అత్యవసర వైద్యసేవలు అందే వరకు శరీరమంతా ఆక్సిజన్‌తో కూడిన రక్తాన్ని ప్రసరింప చేయడంలో సహాయపడుతుందని, ఏఈడీ అనేది పోర్టబుల్ పరికరం ఇది దాన్ని సాధారణ లయను పునరుద్దరించడానికి గుండెకు విద్యుత్ షాక్‌ను అందిస్తుందని అన్నారు. సీపీఆర్, ఏఈడీ తక్షణమే నిర్వహించబడితే సడన్ కార్డియాక్ అరెస్టు నుంచి బ్రతికే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని, వాస్తవానికి సీపీఆర్, డిపిబ్రిలేషన్ త్వరగా ప్రారంభించడం వల్ల 50 శాతం వరకు బ్రతికే అవకాశం రేటును మెరుగుపరుస్తుందని అని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజాకుమార్, ఆరోగ్యశాఖ ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మధువరన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉల్వనూరు వైద్య అధికారి తేజస్విని పాల్గొన్నారు.

# చట్టాలను నిరంతరం అధ్యయనం చేయాలి

## - ఐఏఎల్ స్టడీ సర్కిల్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

*కొత్తగూడెం లీగల్, - ప్రభాతవార్త:* న్యాయవాదులు నిరంతరం చట్టాలను అధ్యయనం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ న్యాయవాదులకు పిలుపునిచ్చారు. కొత్తగూడెం ఐఎంఏ హాల్‌లో సీనియర్ న్యాయవాది ఉదయభాస్కర్ అధ్యక్షతన జరిగిన ఇండియన్ అసోసియేషన్ ఆఫన లాయర్స్ జిల్లా స్థాయి స్టడీ సర్కిల్‌కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ... ప్రస్తుత యుగంలో చట్టాలు రోజురోజుకీ మారుతున్నాయని, హైకోర్టు, సుప్రీంకోర్టులో తీరునపలు కూడా చాలా వస్తున్నాయని, కనుక న్యాయవాదులు చట్టాలతో పాటు తీర్పులను కూడా నిరంతరం అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సత్వర న్యాయం కోసం న్యాయవాదులందరూ కృషి చేయాలని అన్నారు. మూడవ అదనపు



మెజిస్ట్రేట్ శివా నాయక్ మాట్లాడుతూ... కొత్తగా తీసుకొచ్చిన చట్టాలలో ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ చాలా ప్రాముఖ్యమన్నారు. గతంలో ఉన్న చట్టాలకు ఇప్పుడు ఉన్న చట్టాలకు తేడాలను న్యాయవాదులు గుర్తించాలన్నారు. సీనియర్ న్యాయవాదులు గంటా విద్యాసాగర్ రెడ్డి, కేవీకే గుప్తాలు మాట్లాడుతూ... నూతన చట్టాలతో సత్వర న్యాయం బదులుగా న్యాయం మరింత ఆలస్యం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించడానికే చాలా సమయం పడుతుందని, ఈ కొత్త చట్లాఉ తీసుకురావడం కారణంగా న్యాయవాదులు, పోలీస్ అధికారులు కొంత గందరగోళానికి గురై ఇంకా జాపనయం జరిగే అవకాశం ఉందన్నారు. బ్రిటీష్ పాలనలో తెచ్చిన రాజద్రోహం లాంటి కేసులను 120బీ సెక్షన్లను కూడా వివిధ పార్టీలు వ్యతిరేకించాయని, ఇప్పుడు దాని స్థానంలో దేశద్రోహం పేరు మార్చి, శిక్షణ రెట్టింపు చేయడాన్ని ప్రజానీకం వ్యతిరేకిస్తుందని అన్నారు. 498బీ సెక్షన్ కింద భార్యాభర్తలు ఆవేశంలో కేసులు పెట్టుకున్నప్పుడు రాజీపడే అవకాశం లేకపోవడం కారణంగా కుటుంబ వ్యవస్థ నాశనమై దేశమనుగడకు నష్టమన్నారు. ఐఏఎల్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోట్ల మాధవరావు, బొమ్మగాని ప్రభాకర్, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్, సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, జూనియర్ సివిల్ జడ్జి రామారావు, రెండవ అదనపు మెజిస్ట్రేట్ సాయిశ్రీ, పీపీలు ఆర్.విజయ్‌కుమార్, నాగిరెడ్డి, పోసాని రాధాకృష్ణమూర్తి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఎస్.సత్యనారాయణ, న్యాయవాదులు పాల్గొన్నారు.

# హెడ్డాఫీస్ ఎదుట సీఎండీ ఫ్లెక్సీకి పాలాభిషేకం

*కొత్తగూడెం అర్బన్, - ప్రభాతవార్త:* సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ఆశాకిరణం మా బలరాముడు అని, సింగరేణి సంస్థ అభివృద్ధి పదంలో నడిపించేందుకు సంస్థ అధికారులకు, కార్మిక సంఘాలను, కార్మికులను కలుపుకొని సింగరేణి సంస్థని దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలిబెట్టి ముందుకు నడిపిస్తున్న సీఎండీ ఫ్లెక్సీకి కాంట్రాక్టు కార్మికులు పాలాభిషేకం చేశారు. హెడ్డాఫీస్ ఎదుట కాంట్రాక్టు కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ 30 లక్షల ప్రమాదబీమా సదుపాయం కల్పించడంతో



పాటు కాంట్రాక్టు కార్మికులు, వారి కుటుంబాలకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించేందుకు ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటు కోసం కృషి చేస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇనపనూరి నాగేశ్వరరావు, దొడ్డి నిర్మల, ఎడ్ల రాకేష్, సత్యనారాయణ, సీహెచ్ శ్రీనివాస్, చంద్రశేఖర్, పిట్టల శేఖర్, శివ, సిద్దు, వీరు, రాజేష్, కళావతి, సుగుణ, మార్కెట్ అనీత, పంగా రాములు, అరుణ్, రాజశేఖర్, భాగ్యలక్ష్మి, అరుణ, మాధురి, సుభద్ర, సంతోష్, సందీప్, వెంకటేష్, గోపి, మల్లేషన, రూతు, రమాదేవి, అనూష, గాయత్రి, అశ్విని, శిల్ప, జయ, రాంబాబు, సురేష్, శేఖర్, సతీష్, గోపి, వెంకటేష్, రవీందర్, మురళీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువుతో పాటు ఇష్టమైన క్రీడల్లో తర్ఫీదు ఇవ్వాలి

*పాల్వంచ రూరల్, - ప్రభాతవార్త:* గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న క్రీడా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు చదువుతో పాటు వారికి ఇష్టమైన క్రీడల్లో తర్ఫీదు ఇచ్చి రాష్ట్రస్థాయి కాక జాతీయ స్థాయిలో పతకాలు సాధించే విధంగా సంబంధిత కోచ్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ అన్నారు. శనివారం నాడు పాల్వంచ డివిజన్‌లోని కిన్నెరసాని క్రీడా పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థులకు వారికి నచ్చిన క్రీడలకు సంబంధించిన క్రీడలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. కబడ్డీ వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని అన్నారు. సంబంధిత కోచ్‌లు, క్రీడల అధికారి విద్యార్థుల వారికి ఇష్టమైన క్రీడల్లో పాల్గొన్నప్పుడు వారి నైపుణ్యాలను పరిశీలించాలని అన్నారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు మెనూ ప్రకారం వారికి బలవర్ధకమైన ఆహారం ప్రతీరోజు అందించాలని అన్నారు. ఆర్చరీ విభాగంలో పిల్లలు కాస్త వెనుకబడి ఉన్నారని, వారిని కూడా ఆర్చరీలో రాటు దేలేలా సంబంధిత కోచ్‌లు ప్రత్యేక శ్రద్ధ



తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడల అధికారి గోపాలరావు, వాలీబాల్ కోచ్ వాసు, అథ్లెటిక్ కోచ్ రాంబాబు, ఆర్చరీ కోచ్ ప్రసాద్, కబడ్డీ కోచ్ కల్తీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




## చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ఆర్టీసీలో బ్రీతింగ్‌ఎనలైజర్ మిషన్‌ను వెంటనే మార్చాలి



*కొత్తగూడెం అర్బన్, జూలై 27 - ప్రభాతవార్త:* ఆర్టీసీ డ్రైవర్లకు ప్రతీరోజు ఉదయం బ్రీతింగ్ ఎనలైజర్ ఆల్కహాల్ టెస్టు మిషన్‌ను ఉపయోగిస్తున్నప్పుడు అది పనిచేయడం లేదని, దానివల్ల డ్రైవర్లకు పనిష్మెంట్ కింద వారం రోజుల నుంచి రెండు నెలల వరకు డ్యూటీలు లేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పాడైపోయిన మిషన్‌ను మార్చాలని సీఐటీయూ నాయకులు కోరారు. సీఐటీయూ పట్టణ కన్వీనర్ డి.వీరన్న, అద్దె బస్సుల గౌరవ అధ్యక్షుడు భూక్యా రమేష్‌లు మాట్లాడుతూ.. ప్రతీ రోజు ఎటువంటి ఆల్కహాల్ సేవించకపోయినా ఆల్కహాల్ సేవించినట్లు మిషన్ తప్పుడు రిపోర్టు ఇవ్వడం వల్లఆర్టీసీలో పనిచేస్తున్న డ్రైవర్లు తప్పు చేయకపోయినా పనిష్మెంట్‌కు గురవుతున్నారని అన్నారు. వెంటనే ఈమిషన్‌ను మార్చాలని, ప్రత్యామ్నాయ మార్గాలకు ప్రభుత్వ డాక్టర్లచే టెస్టులు చేయించి సర్టిఫికెట్ ఇవ్వాలని అన్నారు. బ్రీతింగ్ ఎనలైజర్ మిషన్లపై ఆధారపడటం వల్ల తప్పుడు రిపోర్టు రావడంతో కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో లిక్కి బాలరాజు, కత్తి నరసింహారావు, సైదులు, శివ, జోజీ, సాధిక్‌పాషా పాల్గొన్నారు.

# సెయింట్ జోసెఫ్ పాఠశాలలో ఘనంగా బోనాల సంబురాలు



*రుద్రంపూర్, జూలై 27 - ప్రభాతవార్త:* స్థానిక ధన్‌బాద్‌లోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో శనివారం బోనాల సంబురాలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్‌రెడ్డి పాల్గొని చిన్నారులకు పండుగ విశిష్టతను వివరించారు. ఎల్‌కేజీ, యూకేజీ చిన్నారుల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు బోనాలు ఎత్తుకొని సంప్రదాయ నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ అబిలాలషన, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాకు ప్రత్యేక చర్యలు

### - కొత్తగూడెం ఎస్ఈ భీకంసింగ్







కొత్తగూడెం, జూలై 27 - ప్రభాతవార్త:
వర్షాలు విస్తారంగా కురుస్తుండటం వల్ల వినియోగదారులకు ఎక్కడా అంతరాయం లేకుండావిద్యుత్ సరఫరా అందిస్తున్నందుకు అధికారులు, సిబ్బందిని సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి అభినందించారని జిల్లా ఎస్ఈ భీకంసింగ్ తెలిపారు. సమస్యలు ఉన్న చోట విద్యుత్ సిబ్బది తక్షణమే స్పందించి విద్యుత్ సరఫరాను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించడంలో వారి సేవలు శ్లాఘనీయమని ఎస్ఈ అన్నారు.




రాబోయే రోజుల్లో మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉన్న వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇప్పటి వరకుర సర్కిల్ పరిధిలో గడిచిన ఏప్రిల్ నుంచి జూలై నెలల్లో 991 వంగిన విద్యుత్ స్తంభాలు, 457 వదులుగా ఉన్న, 457 స్పాన్ల లైన్లు, 132 స్టే వైర్లు మార్చామని అన్నారు. కొంతమంది రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి విద్యుత్ శాఖకు సహకారం అందిస్తున్నారని, ఇకపై ఎలాంటి మరెన్నో కార్యక్రమాలు చేపట్టి విద్యుత్ వ్యవస్థను పటిష్ట పరిచి విదునయత్ అంతరాయాలు, ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపడుతున్నామని వివరించారు.

## అమ్మవారికి ఆషాడమాసం బోనాలు



కొత్తగూడెం అర్బన్, జూలై 27 - ప్రభాతవార్త:
స్థానిక ప్రగతినగర్‌లోని మానస వికాస్ పాఠశాలలో ఆషాడమాసం బోనాల ప్రత్యేక పూజా కార్యక్రమాలు, వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ విద్యార్థినులు అమ్మవారి వేషధారణలు, విద్యార్థులు పోతురాజు వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. కరస్పాండెంట్ గొగినేని కవిత ఆధ్వర్యంలో పాఠశాల నుంచి అమ్మవారి గుడి వరకు బోనాలతో మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారికి బోనాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో కో కరస్పాండెంట్ గొగినేని భార్గవ్‌కుమార్, ప్రిన్సిపాల్ శ్రీవాణి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈఎస్ఐ సేవలను అందించాలి

కొత్తగూడెం కలెక్టరేట్, జూలై27 - ప్రభాతవార్త:
సింగరేణి ప్రాంతాల్లో కార్మిక రాజ్య బీమా సంస్థ (ఈఎస్ఐ) సేవలను విస్తరించాలని సింగరేణి సీఎండీ బలరామ్ కోరారు. గురువారం ఢిల్లీలో ఈఎస్ఐ డైరెక్టర్ జనరల్ (డీజీ) కమల్ కిషోర్ సోను సీఎండీ కలిశారు. ఈ సింగరేణి వ్యాప్తంగా సుమారు 25వేలమంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారని వారికి సంస్థ వైద్యసేవలను అందిస్తుందన్నారు. వారి కుటుంబసభ్యులకు వైద్యసేవలను అందించాలనే విజ్ఞప్తులు వస్తున్నాయని ఈఎస్ఐ వైద్యసేవలను సింగరేణి ప్రాంతాలకు విస్తరిస్తే కాంట్రాక్టు ఉద్యోగులతో పాటు వారి కుటుంబసభ్యులకు నాణ్యమైన వైద్యసేవలు లభిస్తాయన్నారు. కొత్తగూడెం, సింగరేణి థర్మల్ ప్లాంట్‌లలో ఈఎస్ఐ ఆస్పత్రుల ప్రారంభించాలని వీటికి అవసరమైన మౌళిక సదుపాయాలను సంస్థ తరపున కల్పిస్తామని సూచించారు. ప్రతిపాదన పట్ల ఈఎస్ఐ డీజీ స్పందిస్తు మొదటగా ఈఎస్ఐ డిస్పెన్సరీలను ఏర్పాటు చేస్తామని, అవసరం మేరకు వాటిని ఆసుపత్రులుగా అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. ఈ దిశగా అవసరమైన చర్యలు చేపట్టడానికి రాష్ట్రంలోని ఈఎస్ఐ అధికారులకు ఆదేశాలను జారీ చేస్తామన్నారు. సింగరేణిలోని కాంట్రాక్టర్లు ఈఎస్ఐ నిబంధనలను పాటించాల్సి ఉంటుందని, పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వివరాలను ఈఎస్ఐలో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. సంస్థ ప్రతిపాదన పట్ల సానుకూలతను వ్యక్తం చేసినందుకు సీఎండీ కృతజ్ఞతలు తెలిపారు. ఈఎస్ఐ సేవలతో కలిగే ప్రయోజనాలపై కాంట్రాక్టు ఉద్యోగులకు,వారి కుటుంబసభ్యులకు అవగాహనను కల్పిస్తామన్నారు.

## స్వచ్ఛభారతమిషన్ ఓడీఎఫ్ ప్లస్ ప్రత్యేక గ్రామసభ



లక్ష్మీదేవిపల్లి, జూలై 27 - ప్రభాతవార్త:
మండలంలోని శ్రీనగర్ పంచాయతీలో స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్ ఓడీఎఫ్ ప్లస్ ప్రత్యేక గ్రామసభను శనివారంనిర్వహించారు. ఎంపీటీసీ కొల్లు పద్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామంలో ప్రతీ ఒక్కరి ఇంటిలో మరుగుదొడ్డి ఉండాలని, మల విసర్జన బయట ఎవరు చేయకూడదని, దానివల్ల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని, మన శ్రీనగర్ పంచాయతీలో అందరికీ మరుగుదొడ్లు ఉన్నాయి కానీ కొంత మంది మల విసర్జన బయట చేస్తున్నారన్నారు. అలా చేయడం వల్ల మనందరికీ అనారోగ్యమే కాదు చుట్టుపక్కల ఉన్న వారికి కూడా ఇబ్బంది కలుగుతుందని, అందరూ మరుగుదొడ్లను వినియోగించాలని అన్నారు. మురికి కాలువల్లో ఆయిల్ బాల్స్ వేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, బిల్ కలెక్టర్ లక్ష్మణ్, పంచాయతీ వర్కర్లు పాల్గొన్నారు.

## త్రివేణిలో ఘనంగా బోనాల జాతర



లక్ష్మీదేవిపల్లి, జూలై 27 - ప్రభాతవార్త:
స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని త్రివేణి పాఠశాలలో ఆషాడమాసం బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల వేషధారణలు అందరినీ



ఆకట్టుకున్నాయి. చిన్నారులు సంప్రదాయ వేషధారణలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తిశ్రద్దలతో అమ్మవారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీష్, సీఈవో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్‌సింగ్, వైవీ సురేష్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ

## 30న వైద్యనిపుణుల నియామకానికి ముఖాముఖీలు

కొత్తగూడెం కలెక్టరేట్, జూలై27 - ప్రభాతవార్త:
వైద్యవిధాన పరిషత్ పరిధిలోని భద్రాచలం ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో వైద్యనిపుణుల నియామకానికి ముఖాముఖి (వాక్ ఇన్ ఇంటర్వ్యూ)లను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం సూపరింటెండెంట్ రవిబాబు తెలిపారు. ఈనెల 30న భద్రాచలంలోని ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ కార్యాలయంలో ఉదయం 10 నుంచి 5 గంటల వరకు ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నామన్నారు. అర్హత, ఆసక్తి కలిగినవారు విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికేట్స్, జిరాక్స్ (ఫోటోస్టేట్) కాపీలతో హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాలకు కొత్తగూడెం.తెలంగాణ.గౌ.ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

- ఉద్యోగ ఖాళీలు - వేతనాలు (నెలకు రూ.)ః

గైనకాలజీ స్పెషలిస్టు వైద్యుల ఖాళీలు 3 - వేతనం రూ.2లక్షలు
అనస్థీషియా నిపుణులు ఖాళీలు 2- వేతనం రూ.1.5లక్షలు
పిల్లల వైద్యనిపుణులు ఖాళీలు 2- వేతనం రూ.1.5లక్షలు

## జలసంరక్షణపై అవగాహనను పెంపొందించాలిః కలెక్టర్

కొత్తగూడెం కలెక్టరేట్, జూలై27 - ప్రభాతవార్త:
జలవనరుల సంరక్షణపై ప్రజల్లో అవగాహనను మరింత పెంచాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వ ర్యంలో జలశక్తి అభియాన్‌లో భాగంగా ' వర్షపు నీటిని ఒడిసిపట్టాలి ' అనే అంశంపై సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతు గ్రామాల్లో సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణాలతో పాటు ఇళ్లలో ఇంకుడు గుంతల నిర్మాణాలకు తగిన ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. అటవీ పునరుద్ధరణ చర్యలు చేపట్టి, ఆయా కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యులుగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణగౌడ్, జడ్పీ సీఈవో కె.చంద్రశేఖర్, అదనపు కలెక్టర్ విద్యాచందన, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, నీటి పారుదలశాఖ ఈఈ అర్జున్‌రావు, గ్రామీణాభివృద్ధి అదనపు అధికారి ఎన్.రవి, వ్యవసాయ అధికారి బాబురావు, ఉద్యానవనశాఖ అధికారి సూర్యనారాయణ, పాల్వంచ, ఇల్లెందు, మణుగూరు మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సేవలకు సన్నద్ధంగా ఉండాలిః సూపరింటెండెంట్ ఇంజినీరు బీకంసింగ్

కొత్తగూడెం కలెక్టరేట్, జూలై27 - ప్రభాతవార్త:
వానాకాలంలో విద్యుత్ సేవలను అందించడంలో ఉద్యోగులు మరింత సన్నద్ధంగా ఉండాలని జిల్లా సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీరు బీకంసింగ్ అన్నారు. విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికి విద్యుత్ అంతరాయాలు కలుగకుండా సరఫరాకు కృషి చేస్తున్న జిల్లా అధికారులు, ఉద్యోగులను సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి అభినందించారని తెలిపారు. ఇప్పటి వరకు సర్కిల్ పరిధిలో నాలుగు నెలల ( ఏప్రిల్ - జూలై) పరిధిలో వంగిపోయిన 991 విద్యుత్ స్తంభాలు, వదులుగా ఉన్న 457 స్పాన్ల లైన్లు, 132 స్టే వైర్లను మార్చామన్నారు. విద్యుత్ నెట్‌వర్క్‌లో ప్రమాదాలతో ఆస్తి,ప్రాణ నష్టాలకు తావులేకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నామన్నారు. రానున్న రోజుల్లో వర్షాల తాకిడి పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మరింత సన్నద్ధంగా ఉండాలని సూచించారు.

## కుక్కలు, కోతుల బెడదనుంచి రక్షించాలని వినతి

రుద్రంపూర్, జూలై 27 - ప్రభాతవార్త:



మండలంలోని రుద్రంపూర్ పంచాయతీలో కుక్కల బెడద, కోతుల బెడదపై అఖిలపక్షం నాయకులు రుద్రంపూర్ పంచాయతీ కార్యదర్శి నరేందర్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బడే రమేష్, మాజీ సర్పంచ్ గుమ్మడి సాగర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బావు సతీష్, మున్వర్, కాంగ్రెస్ నాయకులు మధుకర్, రుద్రంపూర్ పౌరుడు బావు రమేష్‌లు పాల్గొన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.

## ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



*బోనకల్, జులై 27, ప్రభాతవార్త*

తమ సమస్యలు పరిష్కరించాలని ఆటో కార్మికులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఖమ్మం టూ బోనకల్ ఆటోయూనియన్ కార్మికులు ఖమ్మం సెంటర్లో ఆటోకార్మికులు శనివారం ఆటోలతో ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేపట్టారు. అనంతరం ఈ సందర్భంగా ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మంద యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో డ్రైవర్లు జీవనోపాధి కోల్పోయారని, కుటుంబ పోషణ కోసం ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ తర్వాత అతిపెద్ద ఆటో రంగమని వారు అన్నారు. డ్రైవర్లకు బతుకు రక్షణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్లందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అనారోగ్యంతో చనిపోతే ఐదు లక్షలు, ప్రమాదంలో చనిపోతే పది లక్షలు ప్రభుత్వ ఉచిత ఇన్సురెనుస పాలసీ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికుల సంఘం మండలాధ్యక్షుడు వైస్ ప్రెసిడెంట్ ఏ.నరేష్, ప్రధాన కార్యదర్శి వెంకట్ గౌడ్, కె.రమేష్, కోశాధికారి ఇ.సుధాకర్; వై.ప్రభాకర్, ఎస్.ప్రభాకర్, ఎ.ఆదినారాయణ, పున్నయ్య, రాంబాబు, మస్తాన్, జాన్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## కార్మికవర్గ హక్కుల పరిరక్షణకు పోరాటాలకు సిద్ధం కావాలి




*పాల్వంచ, జూలై 27 - ప్రభాతవార్త:*

కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కోసం సంఘటిత, అసంఘటిత కార్మిక లోకం పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పిలుపునిచ్చారు. శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో ఏఐటీయూసీ పాల్వంచ పట్టణ 2వ మహాసభ నిర్వహించారు. తొలుత రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్‌పాషా మాట్లాడుతూ... కొట్లాడి సాధించిన 44 కారఇ్మక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌గా మార్చాలని కుట్రను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మి ఆదానీ అంబానీలకు అప్పజెప్పేందుకు తీవ్ర కృషి చేస్తుందని విమర్శించారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేసునతన్న శ్రామిక జీవులకు ఏఐటీయూసీ దిక్సుచి వంటిదని, కార్మికులకు ఏ కష్టం వచ్చినా బాసటగా నిలిచే సంఘ ఐటీయూసీ అని కార్మికులు, ఉద్యోగుల హక్కులు, సౌకర్యాలకు స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే పోరాడుతోందని, 8 గంటల పని విధానం, సంక్షేమ చట్టాలను సాధించి పెట్టిందని ఏఐటీయూసీనేనని అన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్, బండి నాగేశ్వరరావు, అడుసుమల్లి సాయిబాబు, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, పద్మజ, భూక్యా శ్రీను, అన్నారపు వెంకటేశ్వర్లు, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, పోగుల కోటేశ్వరరావు, ఎండీ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బేతాళపాడులో వైద్య శిబిరం

*చంద్రుగొండ, జూలై 27 - ప్రభాతవార్త:*



మండలంలోని జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని బేతాళ పాడు గ్రామ పంచాయతీలోని బిట్టుతండా గ్రామంలో వైద్య శిబిరం నఇర్వహించారు. మొత్తం 86 మందికి వైద్య పరీక్షలు చేయగా వీరిలో 5 మంది విషజ్వరంతో బాదపడుతున్నారు.వారికి మందులు అందించారు. ఈ కార్యక్రరమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, సీహెచ్‌వో వెంకటేశ్వర్లు, హెచ్‌ఏ కృష్ణ, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## నేటి 'రాయల' సంస్మరణసభను జయప్రదం చేయండి



*మధిర,జూలై27ప్రభాతవార్త*

ఈనెల 28న ఆదివారం ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో జరుపనున్న సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ కేంద్రకమిటిసభ్యులు రాయలచంద్రశేఖర్ సంస్మరణసభను జయప్రదం చేయాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి సి.వై.పుల్లయ్య పిలుపునిచ్చారు. శనివారం మధిరలోని మాస్‌లైనన కార్యాలయంలో గోడప్రతులను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలచంద్రశేఖర్ ఎమర్జెన్సీకాలంలో విద్యార్థిదశలో విప్లవోద్యమ నిర్మాణానికి అడుగేసారన్నారు. సత్తుపల్లి,మణుగూరు, అశ్వాపురం ప్రాంతాలలో పార్టీ ఇచ్చిన బాద్యతలను అంకితభావంతో నిర్వహించారన్నారు. ఆదివారం ఖమ్మంలో జరిగే ఆయన సంస్మరణసభను జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో డివిజన్‌కార్యదర్శి కె.అర్జున్‌రావు,రమేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన 'లింగాల'



*మధిర,జూలై27ప్రభాతవార్త*

మధిర ప్రభుత్వ సిహెచ్‌సి(వందపడకలు) ఆసుపత్రిని శనివారం జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ సందర్శించారు. ఆసుపత్రిలో ఓపి విబాగం, ఇన్‌పేషెంట్ వార్డులను పరిశీలించిన ఆయన ఆసుపత్రికి వచ్చిన రోగులను వైద్యసేవలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఔట్‌పేషంట్ రిజిస్ట్రర్‌ను, డ్రగ్స్‌స్టోర్‌ను,రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న నేపధ్యంలో అన్నిరకాల వైద్యసేవలతో పాటు మందులను, వ్యాక్సిన్‌లను అందుబాటులో ఉంచి వైద్యసేవలు పూర్తిస్థాయిలో అందించేందుకు కృషిచేయాలని వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు,పలువురు కౌన్సిలర్‌లు ఉన్నారు.

## విధుల్లో చేరిన తహాశీల్దార్

*మధిర,జూలై27ప్రభాతవార్త*



మధిర తహాశీల్దార్‌గా రాళ్ళబండి రాంబాబు శనివారం విధుల్లో చేరారు. శుక్రవారం జరిగిన తహాశీల్దార్ల బదిలీలలో బాగంగా కొణిజర్లలో పనిచేస్తున్న ఆయనను మధిరకు ఇక్కడ పనిచేస్తున్న వెంకటేశ్వర్లును ఖమ్మం కలెక్టరేట్ కు బదిలీచేసిన సంగతి తెలిసిందే. కలెక్టర్ ఆదేశాల మేరకు తహాశీల్దార్‌లు వారివారి కొత్తపోస్టింగ్‌లలో బాద్యతలను చేపట్టారు.

## గుండెపోటుతో ఏఎస్సై మృతి

*చంద్రుగొండ, జూలై 27 - ప్రభాతవార్త:*



పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేస్తున్న ఉబ్బన శ్రీనివాసరావు (60) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెదారు. మృతుడు శ్రీనివాసరావు శుక్రవారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మండల పర్యటనకు వచ్చినప్పుడు ఆయనకు బందోబసునత ఏర్పాటు చేశారు. అకస్మాత్తుగా ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో చికిత్స నిమిత్తం ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుడి స్వగ్రామం కల్లూరు కావడంతో ఆయన మృతదేహాన్ని డీఎస్పీ రెహమాన్, జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి, చంద్రుగొండ ఎస్సై గంజి స్వప్న, పోలీస్ సిబ్బంది సందర్శించి నివాళులర్పించారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## బోనాలతో పోతురాజుల విన్యాసాలతో వేడుకలు



*చింతకాని, జూలై 27, ప్రభాతవార్త :*

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలైన బోనాల సంబురాన్ని నాగులవంచ శ్రీ గ్లోబల్ పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. కొత్త బోనాలలో మట్టి కుండలో నైవేద్యాన్ని వండి బోనాల కుండపై ప్రమిదను ఉంచి బోనాల కుండలతో వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు పాఠశాలకు చేరుకున్నారు. బోనాలు నెత్తిన పెట్టుకొని పురవీధులలో ప్రదర్శనగా అమ్మవారి పాదముల వద్దకు చేరుకున్నారు. విద్యార్థులు పోతురాజు వేషధారణలో ప్రత్యేక అలంకరణతో చేతిలో చంద్రకోల పట్టుకొని బోనాల ప్రదర్శనకు ముందుకు నడిచారు. విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయురాలు అమ్మవారికి బోనాలను సమర్పించారు. పాఠశాల కరప్పాండెంట్ ఎనుకుల్లా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రపంచంలోనే తెలంగాణ బోనాల వేడుకకు ప్రత్యేక స్దానం ఉందన్నారు. మన సంస్కృతిలో భాగమైన బోనాల వేడుకల సాంప్రదాయాన్ని కొత్త తరం కూడా విశిష్టతను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ తన్నీరు రామారావు, ఉపాధ్యాయులు తిరుపతిరావు, మురళి, కోటి, త్రివేణి, ఉమా, సాహితి, శిరీష, బేబీ, మహేశ్వరి, సుష్మ, సుజాత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీశాకాంబరిగా అమ్మవారికి ప్రత్యేక పూజలు



*మధిర,జూలై27ప్రభాతవార్త*

శ్రీశాకాంబరి ఉత్సవాలను పురస్కరించుకుని మధిర పట్టణంలోని శ్రీవాసవికన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శనివారం అమ్మవారిని శాకాంబరిగా పలురకాల కూరగాయలతో అలకరించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. నవరాత్రుల ముగింపును పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేకంగా అమ్మవారికి కుంకుమపూజలను చేసారు. ఈకార్యక్రమంలో పెద్దఎత్తున్న మహిళలు పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లనుచేపట్టి భక్తులకు తీర్థప్రసాదాల వితరణను చేపట్టారు.

అన్నదానం : కళ్యాణవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో కపిలవాయి జగన్మోహన్‌రావు,వెచ్చశ్రీనివాసరావు,దాచేపల్లిరాములతో పాటు పలువురు దాతలు పాల్గొన్నారు. లక్ష్మీపద్మావతిసమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో: పట్టణంలోని బంజారాకాలనీ ప్రాంతంలో వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీపద్మావతి సమేతశ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతి శనివారం లాగే అన్నదాన వితరణను నిర్వహించారు.

# చట్టాలను నిరంతరం అధ్యయనం చేయాలి

## కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్




**ఖమ్మం లీగల్,జులై 27, ప్రభాతవార్త:**
న్యాయవాదులు నిరంతరంచట్టాలను అధ్యయనం చేయాలని కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంతపాటిల్ న్యాయవాదులకు పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడెంహాల్ నందు సీనియర్ న్యాయవాది వై.ఉదయభాస్కర్ అధ్యక్షతన జరిగిన ఇండియన్ ఆసోసియేషన్ ఆఫ్ లాయర్స్ జిల్లా స్థాయి స్డడి సర్కిల్‌కు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రస్తుత యుగంలో చట్టాలు రోజురోజుకి మారుతున్నాయని హైకోర్టు, సుప్రీంకోర్టులో తీర్పులు కూడా చాలా వస్తున్నాయని కనుక న్యాయవాదులు చట్టాలతో పాటు తీర్పులను కూడా నిరంతరం అధ్యయనం చేయాల్సి న అవసరం ఉందన్నారు. సత్వర న్యాయంకోసం న్యాయవాదులందరూ కృషి చేయాలన్నారు. మూడవ అదనపు మెజిస్ట్రేట్ శివనాయక్ మాట్లాడుతూ కొత్తగా తీసుకువచ్చిన చట్టాల్లో ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ చాలా ప్రాముఖ్యమన్నారు. గతంలో ఉన్నచట్టాలకు ఇప్పుడు ఉన్న చట్టాలకు తేడాలను న్యాయవాదులు గుర్తించాలన్నారు. సీనియర్ న్యాయవాదులు గంటా విద్యాసాగర్‌రెడ్డి, కెవికె గుప్తాలు మాట్లాడుతూ నూతన చట్టాలతో సత్వర న్యాయం బదులుగా న్యాయం మరింత ఆలస్యం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించడానికి చాలా సమయం పడుతుందని ఈ కొత్త చట్టాలు తీసుకురావటం కారణంగా కొంత గందరగోళానికి గురై కేసుల్లో జాప్యం జరిగే అవకాశం ఉందన్నారు. బ్రిటీష్ పాలనలో తెచ్చిన రాజద్రోహం లాంటి కేసులను 120బి సెక్షన్లను ఇప్పుడు దాని స్థానంలో దేశద్రోహంగా పేరుమార్చి శిక్ష రెట్టింపు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, జూనియర్ సివిల్ జడ్జి రామారావు, రెండవ అదనపు మెజిస్ట్రేట్ సాయిశ్రీ, ఐఏఎల్ నేషనల్ కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్‌రావు, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడు దుస్సా జనార్ధన్‌రావు, పిపిలు ఆరన విజయ్‌కుమార్, నాగిరెడ్డి, పోసాని రాధాకృష్ణమూర్తి, బారు ఆసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, ఐఏఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భాగం మాధవరావు, సుంకర సత్యనారాయణ, ఖమ్మంజిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ లతీఫ్, ఒరుగంటి శేషగిరిరావు, రాష్ట్ర నాయకులు కె.శ్రీనివాస్, సీనియర్ నాయకులు పోట్ల మాధవరావు, పెమ్మసాని పట్టాబి, పి.అమర్‌చంద్, టి.మల్లేశ్వరరావు, ఐలు నాయకులు శివరామప్రసాద్, పి.కిసన్‌రావు, కె.పురుషోత్తం, జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి, బార్ కోశాధికారి అరకాల కరుణాకర్, న్యాయవాద పరిషత్ నాయకులు పి.విటల్, న్యాయవాదులు రామ్మోహన్, తరుణి, సత్యనారాయణ, షేక్ ఇమావాలి, నల్లమల ప్రతిభ, జికె అన్నపూర్ణ, జి.సునంద, భానుప్రియ, మనోరమ పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో కుళ్ళిన కోడిగుడ్లు పంపిణీ

### - కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటామన్న సిడిపిఓ



**మధిర,జూలై 27ప్రభాతవార్త**
మాతాశిశుసంక్షేమ కేంద్రాలుగా సేవలను అందించాల్సి న అంగన్‌వాడీ కేంద్రాలలో పంపిణీ చేస్తున్న సరుకులు నాణ్యతాప్రమాణాలు లేకుండా ఉంటున్నాయన్న ఆరోపనలకు అదనంగా నాసిరకం కోడిగుడ్లను పంపిణీచేయడంపై లబ్ధిదారులు ఆందోళన వ్యక్తచేస్తున్నారు. మధిర పట్టణంలోని ఎంప్లాయీస్‌కాలనీలో ఉన్న రెండు అంగన్‌వాడీ కేంద్రాలను ఒకే గదిలో నిర్వహి స్తున్నారు. ఈకేంద్రాల ద్వారా రెండురోజుల క్రితం పంపిణీచేసిన గుడ్లు పరిశీలించగా అవి కుళ్ళిపోయి మురుగువాసన వస్తుండడంతో ఆందోళనకు గురైన వారు ఈవిషయాన్ని అంగన్‌వాడీలకు సిడిపిఓ శారదాశాంతి కు ఫిర్యాదుచేసారు. ఈవిషయమై స్వయంగా ఫిర్యాదుదారుల వద్దకు వెళ్లిన సిడిపిఓ వారికి పంపిణీ చేసిన గుడ్ల పరిస్థితి పరిశీలిం చారు. కాంట్రాక్టర్ ద్వారా పంపిణీచేసే ఈగుడ్ల విషయమై గతంలో ఇప్పటివరకు ఫిర్యాదులు రాలేదని, ఈవిషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి నివేదిక ద్వారా అందచేస్తానని ఆమె తెలిపినట్లు ఫిర్యాదులబ్ధిదారులు వెల్లడించారు. అయితే అంగన్‌వాడీ కేంద్రాలలో అందచేస్తున్న సరుకులు,సేవలపై అధికారుల పర్యవేక్షణ కరువైందని పలువురు ఆక్షేపనలు వ్యక్తంచేయడం గమనార్హం. ప్రభుత్వం ఏలక్ష్యం కోసమైతే అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తుందో వాటి సార్ధకత దిశగా యంత్రాంగం పనిచేయాలని తల్లితండ్రులు కోరుతున్నారు.



## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ప్రముఖులు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని శనివారం రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనకప్రసాద్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా జాయింట్ సెక్రటరి ఎం.రామకిషన్‌లు దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన అధికారులు మర్యాదపూర్వకంగా మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## దుమ్ముగూడెం కరకట్ట స్లూయిస్‌లు మూసివేత

### -స్లూయిస్‌ల వద్ద ఇసుక బస్తాలతో పటిష్ట ఏర్పాట్లు



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం వద్ద గోదావరి నీరు అంతకు పెరుగుతుండడంతో దుమ్ము గూడెం గ్రామం గోదావరి వద్ద ఉన్న కరకట్టకు ఉన్న మూడు స్లూయిస్‌లను నీటిపారుదల శాఖ అది .కారులు మూసివేశారు. స్లూయిస్‌లు మూసివేసిన తరువాత గోదావరి నీరు గ్రామంలోకి లీకేజీ కాకుండా ఇసుక బస్తాలతో స్లూయిస్ డోర్ల వద్ద పటిష్టం చేశారు. దుమ్ముగూడెం హెడ్‌లాక్స్ వద్ద గోదావరి నీటిమట్టం 27 అడుగులకు చేరడంతో గోదావరి ప్రవాహర్లూయిస్‌లను తాకింది. దీంతో గోదావరి నీరు గ్రామంలోనికి ప్రవేశించకుండా ఇరిగేషన్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏఈ రాజుసుహాస్ ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మస్తాన్‌వలీ, తదితరులు పాల్గొన్నారు.



# ఇంకుడు గుంత నిర్మాణ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం, జులై 27, ప్రభాతవార్త:** సహజ వనరుల నిర్వహణలో భాగంగా కలెక్టరేట్ నిర్మిస్తున్న ఇంకుడుగుంతల నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ శనివారం తనిఖీ చేశారు. భూగర్భ జలాల వృద్ధికి ఇంకుడు గుంతలు ఎంతో దోహదం చేస్తాయని అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. అనంతరం కలెక్టరేట్ వద్ద చేపడుతున్న బస్ షెల్టర్ నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ప్రజలు,ఉద్యోగుల సౌకర్యం కొరకు కలెక్టరేట్ వద్ద అన్ని బస్సులు ఆగేలా చర్యలు చేపట్టినట్లు అదనపు కలెక్టర్ అన్నారు. బస్‌షెల్టర్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఉద్యానవన అధికారి వెంకటరమణ,అధికారులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లరల్, ఖమ్మం రూరల్



# బోనమెత్తిన త్రివేణి

**ఖమ్మంవిద్యావిభాగం, జులై 27, ప్రభాతవార్త:**



ఆషాడమాస బోనాల సందర్భంగా త్రివేణి పాఠశాలలో ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను ధరించి బోనాలతో శోభాయాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల్లో అత్యంత ప్రముఖమైన పండుగలో బోనాలు పండుగ విశిష్టమైందని అన్నారు. గ్రామ దేవతలను పూజిస్తూ రైతులు సామాన్య ప్రజలు అందరూ కూడా లోక కళ్యాణం కోసం బోనాలను అమ్మవారికి సమర్పించి గ్రామం సమృద్ధిగాఉండాలని గ్రామ సౌఖ్యము పంటలు విరివిగా పండడానికి పెరగడానికి అమ్మవారిని వేడుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సంస్కృతులు సాంప్రదాయాల విలువలు విద్యార్థిని విద్యార్థులకు తెలపడం ఎంతో ఆవశ్యకమని తెలంగాణ జీవన విధానంలో బోనాలు పండుగ ఒక భాగమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు,పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, శ్రీదేవి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఆర్యవైశ్య సంఘ ప్రమాణ స్వీకార మహోత్సవం

## కుట్టుమిషన్, గ్రైండర్, స్కాలర్‌షిప్, నిత్యావసర సరుకులు పంపిణీ



**కార్పొరేషన్, జులై 27, ప్రభాతవార్త:** నగరంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం గుట్టలబజార్‌లో గల ఏసి ఫంక్షన్‌హాల్లో నూతనంగా ఏర్పడిన ఖమ్మంనగర ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు గుమ్మడి శ్రీనివాస్ వారి పాలకవర్గం కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ విచ్చేసి సంఘ పాలక వర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అమరవాది లక్ష్మీనారాయన మాట్లాడుతూ ఖమ్మంనగర ఆర్యవైశ్య సంఘ తక్షణ మాజీ అధ్యక్షులు గోల రాధాకృష్ణమూర్తి, ఖమ్మంనగర ఆర్యవైశ్య సంఘానికి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అగ్రగామిగా నిలిపి రికార్డు స్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టారని రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు చేయించారని ఇప్పుడు ప్రమాణ స్వీకారం చేసిన అధ్యక్షుడు గుమ్మడవెల్లి శ్రీనివాసరావు కూడా ఇంకా ఎక్కువ కార్యక్రమాలు చేసి ఖమ్మంనగర 60వ సంఘానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. నూతన అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన గుమ్మడవెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యక్ష ఎన్నికల్లో నాకు ఓటు వేసిన ఆర్యవైశ్య సోదరులందరికి కృతజ్ఞతలు తెలుపుతూ నా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క ఆర్యవైశ్య సోదరులకు ప్రముఖులకు ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు. నా మీద పెట్టిన బాధ్యతను నేను నా శాయశక్తుల కృషి చేసి మన ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘానికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలు, మంచి పేరు తీసుకురావడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ గౌరవ అధ్యక్షులుగా గోళ్ల రాధాకృష్ణమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాశెట్టి వరప్రసాద్, ప్రదాన కార్యదర్శి రాయపూడి రవికుమార్, కోశాధికారి రాయపూడి జయరాం, ఉపాధ్యక్షులు వూటూరి లక్ష్మీనరసింహారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంటుపల్లి దివాకర్‌గుప్తా, అదనపు కార్యదర్శి ఎడమకంటి రామారావు, అదనపు కోశాధికారి కూర శ్రీనివాస్, ప్రోగ్రాం కమిటి చైర్మన్ బూర్లె పుల్లారావు, యువజన విభాగం అధ్యక్షులుగా పబ్బతి ప్రదీప్, విద్యానిధి చైర్మన్‌గా డాక్టర్ డిపిసి రావు, వివిధ కమిటీలకు చైర్మన్‌గా కోచైర్మన్ సంఘ ఉపాధ్యక్షులుగా సంయుక్త కార్యదర్శి కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వారందరికీ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన ఆర్యవైశ్య కార్యవర్గం నుండి పేద ఆర్యవైశ్యులకు ఒక కుటుంబానికి కుట్టుమిషన్, ఒక కుటుంబానికి గ్రైండర్ ఏడుగురు విద్యార్ధులకు స్కాలర్‌షిప్, 20 మంది పేద ఆర్యవైశ్య కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందించారు.




# రెజొనెన్స్ శ్రీనగర్‌లో హెన్నాజోల్ వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం, జులై 27, ప్రభాతవార్త:** స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజోనెన్స్ స్కూల్లో ఆషాఢ మాసం సందర్భంగా హెన్నాజోల్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ ఆషాఢ మాసంలో తెలుగువారందరూ ఎంతో ఇష్టంగా గోరింటాకు పెట్టుకుంటూ కుటుంబసభ్యులందరితో ఆనందాన్ని పంచుకుంటారు. మెహందీ తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాల్లో ఒక భాగంగా ఉన్నదంటూ అలాంటి మెహందీని విభిన్న ఆకృతులలో కళాత్మకంగా పెట్టుకొని రంగురంగుల దుస్తులలో వచ్చి ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులందరిని అభినందించారు. రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్ సంస్కృతి, సాంప్రదాయాలకు వారధిగా ఉంటుందని తెలియజేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యాప్రమాణాలతో కూడిన సాంకేతిక విజ్ఞాపరిజ్ఞానాన్ని ఉన్నతమైన విలువలను బోదిస్తున్నామంటూ తెలియజేస్తూ నూతన ఆవిష్కరణలకు ముఖద్వారంగా రెజోనెన్స్‌స్కూల్ శ్రీనగర్ నిలుస్తుందని తెలియజేస్తూ మెహంది యొక్క ప్రత్యేకతను వివరించి ఉత్సాహపరిచారు. ఈ హెన్నాజోల్ వేడుకలకు విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాల విలువలను విద్యార్థులలో పెంపొందించుటకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలియజేస్తూ ఆషాడమాసం అనగానే గుర్తుకు వచ్చేది కుటుంబం అంతా కలిసి గోరింటాకు కాళ్లకు, చేతులకు పెట్టుకుని ముచ్చటగా కనిపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# రైతు బీమా పాలసీ కోసం పేర్లు నమోదు చేసుకోండి

## జిల్లా వ్యవసాయ అధికారిణి యం.విజయనిర్మల

**ఖమ్మం, జులై 27, ప్రభాతవార్త:** రైతుభీమా-2024(7వ పాలసీ సంవత్సరం) కొర్కు అర్హత గల రైతులందరూ ఆగస్టు 5లోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిణి యం.విజయనిర్మల శనివారం ఒక ప్రకటన తెలిపారు. ఈ సంవత్సరం జూన్ 28లోపు ధరణి పోర్టల్ ద్వారా దృవీకరించిన నూతన పట్టాదారు పాస్‌బుక్/ ఆర్వోఎఫార్ పొందిన రైతులు, గతంలో పోర్టల్ నందు పేర్లు నమోదు చేసుకొని రైతులు నమోదు చేసుకోవాలని ఆమె అన్నారు. జిల్లాలో నూతన పట్టాదారు పాస్‌బుక్/అర్వోఎఫార్ పొందిన రైతులు 11121 మంది, 5ఎకరాలలోపు పాత పట్టాదారు పాస్‌బుక్/ఆర్వోఎఫార్ రైతులు 3571, 5ఎకరాల పైబడి పాత పట్టాదారు పాస్‌బుక్/ఆర్వోఎఫార్ పొందిక్ రైతులు 384, అర్హత గల మొత్తం రైతులు 15075మంది ఉన్నట్లు ఆమె తెలిపారు. ఇప్పటి వరకు నూతన, పాత పట్టాదారులలో 4062 మంది రైతులు మాత్రమే వారి పూర్తి, వివరాలు అందజేసి, రైతుభీమా పోర్టల్ నందు పేర్లు నమోదు చేసుకున్నట్లు, మిగిలిన 11013 మంది రైతులు ఇంకా పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉందని వ్యవసాయ అధికారిణి తెలిపారు. అర్హత గల రైతులు, రైతుభీమా దరఖాస్తు ఫారం, రైతు పట్టాదారు పాస్‌బుక్, ఆర్వోఎఫార్ జిరాక్స్, ప్రతి రైతు ఆధార్‌కార్డ్ జిరాక్స్‌నకలు,నామినీ ఆధార్‌కార్డ్స్ జిరాక్స్‌నకలులతో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి, రైతుభీమాకు పేర్లు ఆగస్టు 5లోగా నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# అన్నిదానాలకన్నా అన్నదానం మిన్న

**ఖమ్మం రూరల్,జులై 27, ప్రభాతవార్త:** అన్నిదానాల కన్నా అన్నదానం మిన్నా అని ప్రతిఏటా అనవాయితీగా మానసిక పేదలకు చేయూత అందిస్తున్నట్లు ఖమ్మంనగరానికి చెందిన జిల్లా బిసి సంఘం నాయకుడు కన్నం ప్రసన్నకృష్ణ పేర్కొన్నారు. శనివారం ఖమ్మం రూరల్ పరిధిలోని జలగంనగర్‌లోని మెఫి ఆనాధ ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. సుమారు 55మంది మానసికంగా ఎదుగుదల లేనటువంటి పిల్లలకు స్వయంగా వడ్డించి వారి బాగోగులు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో భగవంతుని కృపతో మరిన్నిసేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని అన్నదాత కన్నం ప్రసన్నకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆనాధ ఆశ్రమం నిర్వహకులు ప్రమీల, అన్వేష్,



నాగేశ్వరరావు,నాయకులు వేముల విజయ్, బచ్చుసాయి, జగదీష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణి సంస్థను కాపాడుకుంటాం

- ఆగస్టులోనే లాభాల బోనసు ఇప్పిస్తాం
- పసుపుకార్డు, ఎరుపుకార్డు ఆంక్షలు సరైనచర్య కాదు
- మణుగూరు ఏరియా అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేయక తప్పదు
- ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.జనక్‌ప్రసాద్



*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 27 :*
ఎన్ని అడ్డంకులు ఎదురైనా తెలంగాణ గుండెకాయ సింగరేణి సంస్థను కాపాడుకుంటామని సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్(ఐఎన్‌టీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ కనీసవేతన సలహా మండలి చైర్మన్ బి.జనక్‌ప్రసాద్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియాలో మైన్స్, డిపార్ట్‌మెంట్లలో జరిగిన ఫిట్ మీటింగుల్లో పాల్గొని మాట్లాడారు. తెలంగాణకు గుండెకాయ, దక్షిణాది పరిశ్రమలకు ఆయువుపట్టు సింగరేణి సంస్థ అని అన్నారు. సుమారు 40వేల మందికి ప్రత్యేకంగా, పరోక్షంగా లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్న గొప్ప సంస్థ సింగరేణి అన్నారు. సింగరేణి సంస్థకు బొగ్గుగనులు కేటాయించకుండా వేలంపాట ద్వారా బొగ్గుగనులను పొందాలని ఒక వైపు ఆంక్షలు విధిస్తూనే మరోవైపు సింగరేణి సంస్థను ప్రవేటీకరించబోమని రెండునాలికల ధోరణి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తుందన్నారు. సింగరేణి సంస్థను కాపాడుకునే విధంగా రాష్ట్రప్రభుత్వ చర్యలు ఉంటాయని, ఇందుకు ఐఎన్‌టీయూసీ కృషిచేస్తుందన్నారు. వచ్చే ఆగస్టు నెలలోనే కార్మికులకు లాభాల బోనసు ఇచ్చే విధంగా తమ సంఘం కృషిచేస్తుందని, ఇప్పటికే ఆదిశగా ప్రయత్నాలు ప్రారంభించామన్నారు. కార్మికులపై భారంపడకుండా ఆదాయపన్ను నుంచి పెర్క్స్ యాజమాన్యమే జమచేసే విధంగా చూస్తామన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు రెండు సంవత్సరాలకు పరిమితం చేయడంతోనే ఎన్నికల్లో పాల్గొన్నామన్నారు. కొత్తగూడెంలో కార్మికవర్గానికి సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటుచేసే విధంగా కృషిచేస్తున్నామన్నారు. ఇప్పటికే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా రామగుండం ఏరియాలో సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటుకు పనులు వేగవంతమయ్యాయని అన్నారు. నూతన ఉద్యోగ నియామకాలకు సంబంధించి 35సంవత్సరాల వయస్సు పరిమితిని 40 సంవత్సరాలకు పెంచడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 425మందికి నియామక పత్రాలు అందజేసిందని, ఆ కార్మికవర్గం ఒక్కరోజు మస్టర్ వేసుకోగానే వాటిని అన్నింటినీ నిలిపివేసిందన్నారు. ఆనాడు నిలిపివేసిన 425మందికి నియామక పత్రాలు అందించి సింగరేణి ఉద్యోగులుగా సత్వరమే తీసుకునే విధంగా తమ యూనియన్ కృషిచేసిందన్నారు. మణుగూరు ఏరియా పీకేఓసీ2లో కార్మికులపై అధికారుల ఒత్తిడి ఎక్కువైందని, పద్దతి మార్చుకోవాలని లేకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయక తప్పదన్నారు. రక్షణ చర్యల్లో భాగంగా పసుపుకార్డు, ఎరుపుకార్డు ఆంక్షల చర్యలు సింగరేణి సంస్థ శ్రేయస్సు రీత్యా సరైన చర్య కాదని ఆయన అభిప్రాయపడ్డారు. యాజమాన్యం వెంటనే ఈ చర్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎంఎల్‌యూ ప్రధాన కార్యదర్శి సీహెచ్ త్యాగరాజన్, ఏరియా ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు, కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు ఎండీ.రజాక్‌పాషా, పీతాంబరం, సిల్వేరు గట్టయ్యయాదవ్, నాయుడు, ఎస్కే మస్తాన్, ఎండీ పాబుద్దీన్, జయరాజు, మల్లికార్జున్, సుధాకర్, దశరథ్, కృష్ణచేతన్, రామకృష్ణ, రాము, సంతోష్, చరణ్, యాకయ్య, నాగయ్య, రవి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వరద పెరుగుతుంది

**ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**తహసీల్దార్ తోట సూర్య నారాయణ**

*పినపాక, జూలై 27, ప్రభాతవార్త*



గత కొద్దిరోజులు నుంచి కురుస్తున్న వర్షాలకు గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో మండల పరిధిలోని గోదావరి ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సూర్య నారాయణ సూచించారు. ఈ సందర్భంగా ఆయన శనివారం తహసీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ భద్రాచలం వదనద గోదావరి 53 అడుగులకు మించి ప్రవహిస్తున్న నేపథ్యంలో ఉన్నతాధికారులు మూడో ప్రమాద హెచ్చరిక ను ఇప్పటికే జారీ చేశారని, మండలంలోని ముంపు పరిధిలోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండి స్థానిక అధికారులకు సహకరించాలని కోరారు. స్థానిక అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికికావాల్సిన అన్ని రకాలుగా వసతి సౌకర్యాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రజలు ఎవరూ సమీపంలోని వాగులు, వరద ప్రవాహాల, చెరువు అలుగులు దాటవద్దని హెచ్చరించారు. ప్రజల ఎవరికైనా ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే పోలీసు శాఖ, పంచాయతీ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా స్థానిక పంచాయతీ అధికారులు, సిబ్బంది, వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పిస్తూ మందులను పంపిణీ చేస్తూ పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.

## గోదావరి ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా వుండాలి

*అశ్వాపురం,జూలై27,ప్రభాతవార్త.*



భద్రాచలం వద్ద గోదావరి వరద ప్రవాహం పెరిగి మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేసినందున మండలంలోని గోదావరి వరద ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా వుండాలని సీఐ జి అశోక్‌రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన నెల్లిపాక గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు. గోదావరి వరదలు పెరిగే అవకాశం వున్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఏ క్షణానైనా పునరావాస కేంద్రాలకు వెళ్ళేందుకు సిద్దంగా వుండాలని ముందస్తు చర్యలలో భాగంగా పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఇంట్లో వస్తువులను ఖరీదైన సామాగ్రిని భద్రపర్చుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితిలో 100కు కాల్ చేయాలని తెలిపారు.

## సింగరేణి హెల్త్‌క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 27 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా వైద్యఆరోగ్యవిభాగం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని కొండాయిగూడెం ప్రాథమిక పాఠశాల నందు హెల్త్‌క్యాంపు నిర్వహించారు. సింగరేణి వైద్యులు గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శేషగిరిరావు, వైద్యసిబ్బంది రూపాశ్రీ, నందిని, శ్రావణ్, ఎండీ యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు న్యాయం చేయాలి

**- సీఎం రేవంత్‌రెడ్డికి ఆదివాసీ గిరిజన ఎమ్మెల్యేల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 27 :*



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విభజనకు ముందు ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి 7మండలాల్లో చదివిన ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరుతూ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఆదివాసీ గిరిజన ఎమ్మెల్యేలు శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లోని నిరుద్యోగులు ఎంతోమంది ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పోలవరం ముంపు మండలాల్లో చదువుకున్నారని వారిని టీజీపీఎస్‌సీవోటీఆర్ ఆన్‌లైన్ ధరఖాస్తులలో తెలంగాణాలో స్థానికేతరులుగా గుర్తించడంతో ఉద్యోగం పొందే అవకాశాలులేక ఎంతో నష్టపోతున్నారని అన్నారు. వారి తల్లిదండ్రుల స్థానికత ఆధారంగా తెలంగాణ స్థానికులుగా గుర్తిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఒక జీవోను విడుదల చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు.

## బాలల హక్కులపై అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 27 :*



మణుగూరు జడ్పీకో ఎడ్యుకేషన్ హైస్కూలు నందు శనివారం కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పిల్లల అక్రమరవాణ, బాలల హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వీరాస్వామి, ఎస్సై ప్రసాద్, ఏరియా ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ కె.సునీల్, హెచ్ఎం నాగశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అశోక్‌కుమార్‌కు ఘనసన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 27 :*



మణుగూరు ప్రభుత్వ డిగ్రీకళాశాల ఫిజిక్స్ లెక్చరర్ ఎలగం అశోక్ కుమార్‌కు ఉత్తరప్రదేశ్‌లోని మోనాడ్ యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. డాక్టర్ సతీష్‌కుమార్ అసోసియేటర్ ఆధ్వర్యంలో ఎగ్జామింగ్ ద ఎఫెక్టివ్‌నెస్ ఆఫ్ నానో కాంపోజిట్ కంజుగేటెడ్ పాలిమార్ యాస్ ఆన్ ఎలక్ట్రోమాగ్నటిక్ సీల్డింగ్ మెటీరియల్ అనే అంశంపై పరిశోధనా పత్రం సమర్పించగా మోనాడ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను అందజేసినట్లు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా డాక్టరేట్ సాధించిన అశోక్‌కుమార్‌ను కళాశాల స్టాఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్, అధ్యాపకులు జూపూడి అనిల్‌కుమార్, డాక్టర్ అనురాధ, డాక్టర్ రమేష్‌బాబు, జి.రామ్‌తిరుపతి, డాక్టర్ టి.భాస్కర్‌రావు, నాగిరెడ్డి, సాంబమూర్తి, శిరీష, జబ్బార్, సతీష్, నవీన, సిబ్బంది తలక్‌ఆరా, రమేష్, దిలావర్‌హుస్సేన్, నర్సింహారావు, శారద తదితరులు పాల్గొన్నారు.

## జనక్‌ప్రసాద్‌కు ఘనసన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 27 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ, సింగరేణి ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం, ఏరియా కాంగ్రెస్‌పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఐఎన్‌టీ యూసీ రాష్ట్రప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజ్‌బోర్డు చైర్మన్ బి.జనక్‌ప్రసాద్‌ను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు, నాయకులు వి.ప్రభాకర్‌రావు, వీరభద్రయ్య, ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు గుగులోత్ ధశరద్, బానోత్ కృష్ణ, ఎల్.కిరణ్, పి.ముక్తేశ్వరరావు, గొప్ప సుధాకర్, భూక్యా రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## 31న లింగన్న వర్ధంతిని జయప్రదం చేయండి



గుండాల, ప్రభాతవార్త:

ఈ నెల 31వ తేదీన గుండాల మండలం రోళ్లగడ్డలో న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, లింగన్న 5వ వర్ధంతిని నిర్వహించన్నుట్లు న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వర్‌రావు, డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వర్‌రావు అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2019 జులై 31న కామ్రేడ్ లింగన్నను రోళ్లగడ్డ వద్ద పోలీసులు పట్టుకుని బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పేర్కొన్నారు. లింగన్న మరణించి ఐదేళ్లు అవుతున్నప్పటికీ ప్రజల గుండెల్లో కొలువై ఉన్నాడని తెలిపారు. అయుధాన్ని అందుకుని గ్రామ పల్లెలను ఏకం చేసి ఉద్యమాలు ఊపిరిగాప్రజాసమస్యలే ప్రాణంగాదోపిడిపాలనకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేశాడని పేర్కొన్నారు. లింగన్నను అరెస్టు చేసే అవకాశం ఉన్నప్పటికీ పట్టుకుని బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని అన్నారు. ఈ నెల 31న వర్ధంతి సభ సందర్భంగా 29,30,31 తేదీలలో లిం గన్న వర్ధంతి సభలను జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పర్షికరవి, ఈసంకృష్ణ, ఈశం మంగయ్య, గడ్డం లాలయ్య, మాదాల అశోక్, ఆర్ఎం రామారావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలకు ఫ్యాన్లు, లైట్ల వితరణ



గుండాల, ప్రభాతవార్త:

గుండాల లోని ప్రభుత్వ వైద్యశాలకు వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ గుండాల మండల అధ్య క్షులు మానాల వెంకటేశ్వర్లు ఫ్యాన్లు, లైట్లను వితరణగా అందజేశారు. శనివారం వైద్యశాలలో వాసవి క్లబ్ అధ్యక్షుడు మానాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పుల్లఖండం ఉపేందర్, ట్రెజరర్ అనుమోలు వెంకటేశ్వర్లు ఫ్యాన్లను, లైట్‌లను స్పాన్సర్ చేసి అందజేశారు. అనంతరం వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులకు పాలు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యశాల వైద్యాధికారి మనిష్‌రెడ్డి మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వైద్యశాలకు ఫ్యాన్లను, లైట్లను అందజేయడం సంతోషకరమని తెలిపారు. రోగులకు మౌళిక సదుపాయాల దృష్ట్యా అవసరమైన వస్తువులను అందిచడం పట్ల రోగులు, గుండాల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మానాల వీరన్న, మానాల ప్రభాకర్, మానల శ్రావణ్, గౌరిశెట్టి సత్యనారాయణ, అయిత శ్రీశైలం, నాగమల్లయ్య, పూజిత్, తవిడిశెట్టి నాగరాజు, రాంబాబు, తాటిపల్లి సత్యం, తాటికొండ వీరన్న పాల్గొన్నారు.

## సిపిఎం నేత శంకర్‌కు ఛైర్మెన్ నివాళులు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

అనారోగ్యంతో మృతి చెందిన సీపిఎం నేత కూకట్ల శంకర్‌కు ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు నివాలులు అర్పించారు. శనివారం మృతుడి నివాసంలో శంకర్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. శంకర్ గొప్ప వ్యక్తిత్వంకల వాడని అన్నారు.

## రాయల సంతాప సభను జయప్రదం చేయండి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా కేంద్ర కంట్రోల్ కమిటీ ఛైర్మెన్ రాయల చంద్రశేఖర్‌సంతాప సభను ఆదివారం ఖమ్మంలోని ఎస్.ఆర్.గార్డెన్స్‌లో నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు. శనివారం సంతాప సభ ప్రచార పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు. రాయల చంద్రశేఖర్ విద్యార్థి దశ నుంచే కుటుంబ ప్రేరణతో ఎస్ఆర్, బీజేఎన్ఆర్ కళాశాల ఎన్నికలలో సెక్రటరీగా గెలిచారన్నారు. అనంతరం రహస్య జీవితాన్ని గడుపుతూ అనేక సార్లు పోలీస్ ఎదురుకాల్పుల్లో దళాలను కాపాడుకొన్నారని పేర్కొన్నారు. దోపిడి లేని సమాజంం కోసం 50ఏళ్లుగా ఉద్యమాలలో పాల్గొన్నాడని తెలిపారు. రాయల సంతాప సభకు అన్ని వర్గాల ప్రజలు హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బర్ర వెంకన్న, యాదలపల్లి సావిత్రి, ఈసం వంకర్, రేస్‌బోస్, పూనెమ్ కుమార్, షేక్ యాకూబ్‌షావలి, అజ్మీర బిచ్చ, ముత్తక్క, శ్రీరామ్‌కోటయ్య, రేసు సరిత, పాయం వెంకన్న, వీరన్న, రమాగౌతమి, లక్ష్మి పాల్గొన్నారు.

## మేకల మల్లిబాబుకు సముచిత స్థానం కల్పించాలి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

ప్రజలకు అండగా ఉంటూ మూడు దశాబ్దాలుగా రాజకీయ అనుభవం ఉన్న మేకల మల్లిబాబుయాదవ్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పించాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ఐక్యవేదిక మండల కమిటీ కన్వీనర్ పుట్టా ఉపేందర్ అన్నారు. శనివారం కరెంట్ ఆఫీస్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబి డైరెక్టర్‌గా, కామేపల్లి మండల జడ్పీటీసీగా, మూడు దఫాలుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ అధ్యక్షులుగా పనిచేసిన అనుభవ ం ఉన్న మేకల మల్లిబాబు యాదవ్ సముచిత స్థానం కల్పిస్తే పేదప్రజలకు బాసటగా నిలుస్తారని పేర్కొన్నారు. బోడేపుడి రమేశ్‌బాబు, రామ్‌రెడ్డి వెంకట్‌రెడ్డి ప్రదాన అనుచరుడిగా ప్రస్తుతం పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోరం కనకయ్య అనుచరుడిగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేకల మల్లిబాబు యాదవ్‌కు సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం నాయకులు బోయిన కనకయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రశాంత్, సన్న, మైనార్టీ రహీం, గుర్రం వీరస్వామి, శ్రీకాంత్, రామకృష్ణ, నాగార్జున, శంకర్, నవీన్, ప్రభాకర్, సుధాకర్, వెంకటేశ్, దేవేందర్, సంతోష్, మురళీ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం బాగుండాలని..

గుండాల, ప్రభాతవార్త:



గుండాల గ్రామ పంచాయితీ పరిధిలో పారి శుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు మాజీ ఉప సర్పంచ్ మానాల ఉపేందర్ రెయిన్ కోట్స్‌ను పంపిణీ చేశారు. శనివారం కార్మికులందరికీ రెయిన్ కోట్స్‌ను పంపిణీ చేసి మాట్లాడుతూ అనునిత్యం గ్రామపంచాయితీ పరిశుభ్రం కోసం విధులు నిర్వహిస్తున్న కార్మికులు వర్షంలో తడుస్తూ పనిచేస్తున్నారని అన్నారు. కార్మికులు వర్షాలను సైతం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యం కోసం పారిశుద్ధ్య రహిత పంచాయితీగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారని చెత్తా చెదారాన్ని తొలగిస్తూ ప్రాణాలను సైతం పనంగా పెడుతున్నారన్నారు. ప్రజల కోసం పాటుపడే కార్మికులకు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో రెయిన్ కోట్స్‌ను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానాల సతీశ్, శ్రవణ్, తౌడిశెట్టి రాము, గౌరిశెట్టి శరత్ పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ప్రభుత్వ వైద్యశాలలో ఔషద మొక్కలు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



ప్రభుత్వ వైద్యశాలలో ఇల్లెందు పురపాలకం ఆధ్వర్యంలో ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కమిషనర్ యాదగిరి ఔషద మొక్కలను నాటారు. శనివారం వైద్యశాల పరిసరాలను శుభ్రం చేయించిన అనంతరం రణపాల, ఉసిరి, బోప్పాయి, తిప్పతీగ, మునగ తదతర ఔషద గుణాల కలిగిన మొక్కలను నాటారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచన మేరకు ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు మొక్కలు నాటే బాధ్యతను తీసుకుంటామని హామీ ఇచ్చిన నేపథ్యంలో మొక్కలు నాటినట్లు తెలిపారు. నాటిని ప్రతి మొక్క ఔషద గుణం కలిగి ఉంటుందని వైద్యశాలకు వచ్చే వారు ఈ మొక్కలను సద్వినియోగం చేసువాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుశ్‌షావలి, పర్యావరణ ఇంజినీర్ అతహర్, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు వర్షంలోనే భోజనాలు చేయాల్సిన పరిస్థితి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



ఆశ్రమ పాఠశాలల్లో డైనింగ్ హాల్స్ లేకపోవడం వల్ల విద్యార్థులు వర్షంలోనే భోజనం చేయాల్సిన పరస్థితి నెలకొందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు హరీశ్ అన్నారు. శనివారం ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు డైనింగ్ హాల్స్‌ను ఏర్పాటు చేయాలని ఏటీడీవో ఎస్.రాధమ్మకు వినతి పత్రం అందజేశారు. గతంలో అనేక సార్లు అధికారులకు డైనింగ్ హాల్స్‌ను ఏర్పాటు చేయాలని వినతి పత్రాలను అందజేసినా ఫలితం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించాలని ఐటీడీఏ పీవో ఆశ్రమ పాఠశాలలను సందర్శించి సమస్యను పరిష్కరించాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య సమస్యలను పరిష్కరించాలని వెంటనే డైనింగ్‌హాల్ నిర్మాణానికి సంబందించి ఎస్టిమేట్ తయారు చేసి అధికారులకు పంపించాలని డిమాండ్ చేశారు.

## రైతులు పంట రుణాలను సకాలంలో చెల్లించాలి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

రైతులు పంట రుణాలను సకాలంలో చెల్లించి కొత్త రుణాలను పొందాలని ఎస్.బి.ఐ రీజినల్ మేనేజర్ సత్యనారాయణ అన్నారు. శనివారం మండలంలోని ఇల్లెందు శాఖ నాయకులగూడెంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులు కొత్త పంటలకు రుణాలు రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. రైతులు వ్యక్తి గత ఇన్యూరెన్స్ పి.యం.జే.జే.బి.వై, పి.యం.ఎస్.బి.వై చేయించుకోవాలని రైతులందరూ ఇన్యురెన్స్ పొందాలని అన్నారు. రైతులు వర్షాకాలంలో వ్యక్తి గత జాగ్రత్తలను పాటించాలని పేర్కొన్నారు. రైతులందరూ బ్యాంకులు సూచించే విధంగా పంట రుణాలను రెన్యూవల్ చేసుకోవడం వల్ల కొత్త రుణాలను సులభంగా పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి.ఐ ఇల్లెందు శాఖ చీఫ్ మేనేజర్ పి.సి.ప్రధాన్, ఎఫ్,ఓ బి.సురేశ్, గ్రామ సర్పంచ్ రామయ్య, రైతులు పాల్గొన్నారు.

# అశ్రు నయనాలతో జక్కంపూడి అంత్యక్రియలు

*తల్లాడ, జులై 27, ప్రభాతవార్త*

గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు, రాజకీయాల్లో అరుదైన వ్యక్తిత్వం కలిగిన జక్కంపూడి కృష్ణమూర్తి (70) శనివారం తెల్లవారుఝామున మృతిచెందడంతో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బిల్లుపాడు తరలివచ్చారు. కడసారి చూపు కోసం వందలాది మంది తరలిరాగా బిల్లుపాడులో విషాదం



నెలకొంది. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర రావు, సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, తాటి వెంకటేశ్వ రరావు, మెచ్చా నాగేశ్వరరావు, జిల్లా నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, టిడిపి జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం, కేతినేని హరీష్ తదితరులు జక్కంపూడి పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. జక్కంప ూడితో తనకున్న సానిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు.



**సిపిఎం నాయకులు పోతినేని. నున్నా నివాళులు...**

జక్కంపూడి మరణ వార్త తెలియగానే సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, మండల కార్యదర్శి అయినాలరామలింగేశ్వరరావు, సంక్రాంతి భాస్కరరావు, నల్లమోతు మోహన రావు, శీలం సత్యనారాయణరెడ్డి నివాళులర్పిం చారు.

**స్థానిక నాయకులు సంతాపం....**



మొన్నటి వరకు తమతో కలిసి పనిచేసిన జక్కంపూడి కృష్ణమూర్తి మరణ వార్త తెలిసిన వెంటనే తల్లాడ మండల నాయకులు జక్కంపూడి ప్రధాన అనుచరుడు దుండేటి వీరారెడ్డి, మారెళ్ళ లక్ష్మణరావు, గుత్తా వెంకటేశ్వరరావు, అనుమోలు బుద్ధి సాగర్, కొమ్మినేని ప్రభాకరరావు, విద్యాసాగర్, వేమిశెట్టి నాగన్న, కేతేపల్లి భాస్కరరావు, సరికొండ అప్పలరాజు తదితరులు నివాళులర్పించారు.

**పాడే మోసిన దయానంద్...**

నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే భర్త డాక్టర్ మట్టా దయానంద్ జక్కంపూడి పాడే మోశారు. తల్లాడ మండలంలో తమతో మొదటి నుండి జక్కంపూడి కృష్ణమూర్తి సంపూర్ణ మద్ధతు ప్రకటించి గెలుపులో కీలకంగా మారారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు



కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, దీవెల కృష్ణయ్య, రాయల రాము, కాపా అప్పయ్య, గణేశుల రవి, సామినేని రామప్పారావు, వడ్డే రామారావు, ఎర్రి నరసింహారావు, దిరిశాల నరసింహారావు, పాశంగులపాటి లక్ష్మీనారాయణ, సొసైటి చైర్మన్ తూము వీరభద్రరావు, ఉపాధ్యాయ సంఘం మాజీ నేత సామినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**టిడిపి నాయకుల సంతాపం...**

జక్కంపూడి పార్థీవదేహాన్ని టిడిపి అధ్యక్షుడు కూచిపూడి వెంకటేశ్వర్లు, రావూరి రవిప్రసాద్, తల్లాడ మాజీ విడిసి చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, దీవెల బాబు, దిరిశాల సత్యనారాయణ తదితరులు నివాళులర్పించారు.

**బీఆర్ఎస్ నాయకుల నివాళులు...**



జక్కంపూడి పార్థీవదేహాన్ని ఎంపిపి దొడ్డా శ్రీను, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, డి. వెంకటలాల్, దూపాటి భద్రరాజు, దిరిశాల దాసూరావు తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

**తండ్రి మృతదేహం వద్ద రోధించిన కుమారులు, భార్య....**

జక్కంపూడి కృష్ణమూర్తి అనారోగ్యంతో మృతిచెందగా భార్య ప్రేమలత, కుమారులు కిషోర్, రాము, తమ్ముడు చంద్రశేఖర్ పార్థీవదేహంపై పడి రోధించిన తీరు పలువురిని కలచివేసింది. గత మూడు నెలల నుండి కంటికి



రెప్పలా కాపాడుకుంటూ కోలుకుంటారని ఊహించగా శనివారం తెల్లవారుసమయంలో తమ నుండి దూరమయ్యారని రోధించిన తీరు అక్కడ ఉన్న ప్రతి ఒక్కరిని విషాదంలో నింపింది.

# స్మార్ట్‌కిడ్జ్‌లో వేడుకగా బోనాల సంబురం

**బోనాలతో, పోతురాజుల విన్యాసాలతో వేడుకలు**

**అమ్మవారికి బోనాలు సమర్పించిన విద్యార్థులు**

*ఖమ్మం విద్యావిభాగం, ప్రభాతవార్త:*

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలైన బోనాల సంబురాన్ని స్థానిక స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో శనివారం వేడుకగా నిర్వహించారు. బోనాలుమట్టి కుండలో నైవేద్యాన్ని వండి బోనాల కుండపై ప్రమిదను ఉంచి బోనాల కుండలతో వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు పాఠశాలకు చేరుకున్నారు. బృందాలుగా బోనాలతో



పురవీధులలో ప్రదర్శనగా అమ్మవారి గుడి వద్దకు చేరుకున్నారు. పాఠశాల విద్యార్థులు పోతురాజు వేషదారణలో ప్రత్యేక అలంకరణతో చేతిలో



చంద్రకోల పట్టుకొని బోనాల ప్రదర్శనకు ముందు నడిచారు. బోనాలు నెత్తిన పెట్టుకున్న ఉపాధ్యాయునీలు ప్రదర్శనలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని బోనాల వేడుకలు ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. ప్రపంచంలోనే తెలంగాణ బోనాల వేడుకకు ప్రత్యేకస్థానం ఉందన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను పాఠశాల విద్యార్థులకు తెలియజేసేందుకే పాఠశాలలో బోనాల వేడుకలు, బతుకమ్మ ఉత్సవాలు తదితర తెలంగాణ ప్రత్యేక పర్వదినాలను జరుపుతున్నామని కృష్ణ చైతన్య పేర్కొన్నారు. తరతరాలుగా మన రాష్ట్ర సంస్కృతిలో భాగమైన బోనాల వేడుకల సాంప్రదాయాన్ని కొత్త తరం కూడా విశిష్టతను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు మన రాష్ట్ర ప్రత్యేక సంబురాలు గురించి తమ పిల్లలకు తెలియజేసి సాంప్రదాయాల నిర్వహణలో భాగస్వాములు అయ్యేలా శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

### డిగ్రీ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

*అన్నపురెడ్డిపల్లి, జులై 27, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణా వెనుకబడిన తరగతులసంక్షేమ గురుకుల బాలుర డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ బురాన్‌శనివారం విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్.సి.ఓ అంజలి, డి.సి.ఓబుల్యా రాణి గార్ల ఆదేశాల మేరకు ఖాళీలను బర్తీ చేయనున్నామని, ఎంట్రన్స్ టెస్ట్ రాయని విద్యార్థులు కూడా ఈ నెల 31 లోగా అన్నపురెడ్డిపల్లి డిగ్రీ కళాశాలలో ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఈ కళాశాలనందు విద్యార్థులకుఉచితంగా విద్యతో పాటు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, వసతి సోకర్యాలను ఏర్పాటు చేయటంజరిగిందని, సైన్స్, ఆర్ట్స్ గ్రూపులలో మొత్తం 40 ఖాళీలు ఉన్నాయన్నారు, ఈ అవకాశాన్ని విద్యార్థులుసద్వినియోగం చేసుకోసుకోవాలని కోరారు. మరిని ్న వివరాలకు 9059490623, 8328498711, 8500006021నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

### పాఠశాలలో నలుగురు పిల్లలే హాజరైతే ఎలా..?

*తల్లాడ, జులై 27, ప్రభాతవార్త*



మండల పరిధిలోని మంగాపురం పాఠశాలకు నలుగురు పిల్లలే హాజరవుతుండటంతో ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి అక్కడి ఉపాధ్యాయుడు ఆర్. వేణును ప్రశ్నించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా కృషిచేయాలని, ఈ మేరకు రెండు మూడు రోజుల్లో గ్రామంలో తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా పిల్లలతో అక్షరాలు వ్రాయించారు.

### విద్యుత్ ఉద్యోగులకు జీపీఎఫ్ అమలుచేయాలి



*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 27 :*

విద్యుత్ సంస్థల్లో 2004లోపు విధుల్లో చేరిన ఉద్యోగులందరికి జీపీఎఫ్ అమలుచేయాలని ఈపీఎఫ్ టూ జీపీఎఫ్ సాధనకమిటీ శని వారం బీటీపీఎస్ చీఫ్ఇంజనీర్ బి.బిచ్చన్నను కలిసి వినతిపత్రం అందజేసిం ది. అన్నిప్రభుత్వ సంస్థల్లో 2004వరకు జీపీఎఫ్ అమలవుతుందన్నారు. కేవలం విద్యుత్ సంస్థల్లో మాత్రమే 1999 జనవరి 31న విధుల్లో చేరిన ఉద్యోగుల వరకు జీపీఎఫ్ అమలుచేస్తున్నారని తెలిపారు. 2004 సంవత్సరం వరకు విధుల్లో చేరిన ఉద్యోగులందరికీ ఈ పథకం అమలయ్యే వరకు నిరసన ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.మంగీలాల్, సీహెచ్.రాజబాబు, బి.భీమ్యా, కోటేశ్వరరావు, రవీందర్‌రెడ్డి,శ్రీనివాస్‌చసురేష్, వి.ప్రసాద్, ఎం.రాజమనోహర్, సత్యనారాయణ, సాదిక్, వీరస్వామి, నాగేశ్వరరావు, రమేష్ పాల్గొన్నారు.

### పదవీవిరమణ ఆత్మీయసత్కారం

**మణుగూరు, ప్రభాతవార్త,** : పీకేఓసీ2లో శనివారం ఈ నెలాఖరున పదవీవిరమణ చేస్తున్న ఆపరేటర్లు దొరైరాజ్, వాసుదేవన్‌లకు సహ ఉద్యోగులు ముందస్తుగా పదవీవిరమణ ఆత్మీయసత్కారసభ నిర్వహిం చారు. వాసుదేవన్, దొరై రాజ్‌ల వృత్తినైపుణ్యతను స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని పీకేఓసీ డిప్యూటీ మేనేజర్ మాలోత్ నాగేంద్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అండర్‌మేనేజర్ బి.రామదాసు, బాబ్జీ, కోలా వెంకటేశ్వర్లు, దేవేష్, రవిచంద్ర, నాయుడు, సమీంద్రాచారి, అంజయ్య, సురేష్, శ్రీనివాస్, కుమారస్వామి, యాకయ్య, కిషన్, ఆశీర్వాదం, అంజీమియా, చేరాలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదానికి వ్యతిరేకంగా మహిళల హక్కులకు ఉద్యమించాలి



**కారేపల్లి, జూలై 27,, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజల్ని విడదీసే మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతూ ప్రజా ఉద్యమాలు నిర్వహించడమే మన్యం శేషమ్మకు ఇచ్చే నిజమైన నివాళి అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీపీఎం మహిళా ఉద్యమ నాయకురాలు మన్యెం శేషమ్మ సంస్మరణ సభ బాజు మల్లాయిగూడెం శాఖ కార్యదర్శి వల్లబోయిన కొండలరావు అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం సీపీఎం నేత పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ.... స్వతహాగా మన్యం శేషమ్మ ప్రజా ఉద్యమాలలో పోరాడటమే కాకుండా తన కొడుకులను, కూతుర్లను తర్వాత తరాన్ని కూడా కమ్యూనిస్టులుగా మలచి ఎందరికో స్ఫూర్తినిచ్చిందని కొనియాడారు. నేడు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో కార్మిక కర్షకుని చీల్చుతూ ప్రజా ఉద్యమాల్ని బలహీనపరచడం చేస్తున్న సమయంలో శేషమ్మ మరణం పార్టీకి తీరని లోటని తెలిపారు. ప్రజలలో ఐక్యత తీసుకొని వచ్చి నేడు మనువాద సంస్కృతితో మహిళలపై అత్యాచారాలు, మహిళా హక్కులకు భంగం వాటిల్లడం, మహిళలను వంటింటికే పరిమితం చేసి తక్కువ చూపు చూడడం వంటి విధానాలు నడుస్తున్న క్రమంలో ప్రజలంతా ఐక్యతగా ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు నిర్మించడం ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటం బాధ్యతని అందుకు శేషమ్మ స్ఫూర్తితో ఆమె ఆశయ సాధన కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సంసమ్మరణ సభలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, సీపీఎం సింగరేణి మండల కార్యదర్శి కే నరేంద్ర, కామేపల్లి మండల కార్యదర్శి అంబటి శ్రీనివాసరెడ్డి, సీపీఎం సీనియర్ నాయకులు గుండా సత్యనారాయణరెడ్డి, గుండా వెంకటరెడ్డి, ఉపేందర్, యనమనగండ్ల రవి, అజ్మీర శోభన్, సురబాక సర్వయ్య, భారతలక్ష్మీ, చేరు లలితమ్మ, చేరు వెంకన్న, ఎర్రిపోతు భద్రయ్య, ధరావత్ వినోద్, ధరావతు రవి, భూక్యా శ్రీను, కుమారులు మన్యం బ్రహ్మయ్య, మన్యం శ్రీనివాసరావు, కూతుర్లు జయ, అరుణ, ఇతర కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ఘనంగా పగడాల మంజుల పుట్టినరోజు వేడుకలు



**కారేపలి, జూలై 27, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల జన్మదిన వేడుకలు శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పగడాల మంజుల పుట్టినరోజును పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తనపై ఇంతటి ప్రేమను చూపిన మండల నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొలగాని శ్రీను, టౌన్ ప్రెసిడెంట్ వీసాల ఛాయాదేవి, మండల మహిళా అధ్యక్షురాలు, భీముడు సీనియర్ నాయకులు వినోద్, పెద్దబోయిన ఉమాశంకర్, మాజీ సర్పంచ్ పద్మ, మంగ్యా నాయక్, ఎస్‌కె తాజుద్దీన్, మైనార్టీ అధ్యక్షుడు ఎస్‌కె మజీద్ పాషా, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి యాకూబ్‌అలీ, రోశయ్య, మల్లేష్, ఈసాల వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు రక్తదాన శిబిరం

**కారేపల్లి, జూలై 27,, ప్రభాతవార్త :** కారేపల్లి లో జరిగే రక్తదాన శిబిరాన్ని జీవన్‌లాల్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జీవన్‌లాల్ యువసేన నాయకులు అజ్మీర వీరన్న తెలిపారు. మాజీ శాసనసభ్యులు రాములు నాయక్ తనయులు తెలంగాణ, ఆంధ్రా ఇన్‌కమ్ ట్యాక్స్ కమిషనర్ లావుడ్యా జీవన్‌లాల్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం కారేపల్లిలో 8:30గంటలకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, మాజీ ఎమ్మెల్యే, జీవన్‌లాల్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# రైతును అప్పుల కుప్పకు రాజును చేశారు



**కారేపల్లి, జూలై 27, ప్రభాతవార్త :** రైతును రాజు చేస్తామని ఎన్నికల అవసరానికి హామీలు గుప్పించి గద్దెనెక్కిన తర్వాత రైతును అప్పుల కుప్పకు రాజును చేస్తున్నారని సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకులు పీ సోమయ్య, పోతినేని సుదర్శన్‌రావు శనివారం పేర్కొన్నారు. ఇటీవల ఇంజక్షన్ వికటించి మృతి చెందిన రేపాకుల లాలయ్య సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ.... వ్యవసాయం సబ్సిడీలు తగ్గిపోయి వ్యవసాయ గిట్టుబాటు కాక రైతులు వ్యవసాయం విడిచివేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు మారుతున్న రైతు సమస్యలకు పరిష్కారం లభించటం లేదన్నారు. మాణిక్యారం శాఖ కార్యదర్శిగా అందరిని మెప్పించి, ఒప్పించి పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన అమరజీవి రేపాకుల లాలయ్య సైతం వ్యవసాయంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని గిట్టుబాటు కాక వాచ్‌మ్యాన్‌గా ఉండాల్సి వచ్చిందన్నారు. సీపీఐ (ఎం) కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ.... సిద్ధాంత నిబద్ధతకు కట్టుబడి కార్యకర్త లాలయ్య అని కొనియాడారు. శాఖ కార్యదర్శిగా పార్టీ కార్యక్రమాలు నిర్వహించటంలోను, పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. అందరితో కలివిడిగా ఉంటూ పార్టీ ప్రత్యార్థులను మెప్పించే సామర్థ్యం లాలయ్య సొంతమన్నారు. లాలయ్య మృతి కుటుంబానికే కాక పార్టీకి తీరని లోటన్నారు. లాలయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. పోతర్ల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, జిల్లా నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు సత్యనారాయణ, ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్ బానోతు బస్సీలాల్, మండల నాయకులు వజ్జా రామారావు, రేగళ్ల మంగయ్య, దాసరి మల్లయ్య, పండగ కొండయ్య, కే ఉమాపతి, కరపటి సీతారాములు, దమ్మాలపాటి ప్రభాకర్, గ్రామ పెద్దలు మేకల వీరన్న, శివలింగం, ఈదర కోటేశ్వరరావు, భూక్యా రంగారావ్, అజ్మీర శోభన్‌నాయక్, రాజు, వీరబాబు, లాలయ్య, కుటుంబ సభ్యులు భార్య వీరమ్మ, కూతురు నవ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన వితరణ



**వైరా,జులై27,ప్రభాతవార్త:** గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో లయన్ వుంద్రు శ్యామ్‌బాబు అమ్మ వుంద్రు అమ్మాజి 5వ వర్ధంతి సందర్భంగా గొల్లపూడి వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ వుంద్రు శ్యామ్‌బాబు, వరలక్ష్మి దంపతులను అభినందించారు. వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదానం చేయడం మంచి ఆలోచన అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎస్‌టి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జెడ్‌సి వుంద్రు వరలక్ష్మి, గంగవరపు కిషన్, వుయ్యూరు రామకృష్ణ, వుంద్రు అజయ్, వుంద్రు జస్వర్, వృద్ధాశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏటీసీలుగా మారనున్న ఐటీఐలు - రుద్రంపూర్ ఐటీఐలో సంబురాలు



**రుద్రంపూర్, జూలై 27 - ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేయాలని తీసుకున్న నిర్ణయంలో భాగంగా ప్రస్తుతం ఉన్న శిక్షణ కార్యక్రమాలు సైతం కొత్తతరహాలో సంతరించుకోనున్నాయి. రెండు మూడు దశాబ్దాల నుంచి కేవలం శిక్షణ కార్యక్రమాలనే ఐటీఐల్లో కొనసాగిస్తుండగా ఇకపై ఐటీఐల్లో సరికొత్త కోర్సులు అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీరా సురేష్‌నాయక్ తెలిపారు. బడ్జెట్ ఒక్కో ఏటీసీ కోసం రూ.4.77 కోట్లు కేటాయించిన నేపధ్యంలో రుద్రంపూర్ ఐటీఐలో సంబురాలు జరుపుకున్నారు. బోధన సిబ్బందికి, విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలిక్ దీపక్, కాటి సందీప్, లావుడ్యా శివవర్ధన్, షేక్ మోహిన్, షేక్ సమీర్‌లు పాల్గొన్నారు.

## వెంకటప్రసాద్ జన్మదిన వేడుకలు



**వైరా,జులై27,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుమ్మా రోశయ్య ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేతనత పెరుగు మోహన వెంకటప్రసాద్ జన్మదిన వేడుకలను శనివారం వైరాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రసాద్ రానున్న రోజుల్లో ఆయురారోగ్యాలతో ఉండి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. మోహన వెంకటప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో నాయకులు, ప్రజల మధ్య పార్టీలు ముఖ్యం కాదని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఆయనకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల నాని తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి బస్టాండ్‌లో పోలీస్ ఔట్ పోస్ట్ ప్రారంభం




*సత్తుపల్లి, జూలై 27, ప్రభాతవార్త:*
స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో పోలీస్ ఔట్ పోస్టును సిఐ టి. కిరణ్ డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ కిరణ్ మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినుల పట్ల ఎవరైనా అనుచితంగా ప్రవర్తించి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలుంటాయని అన్నారు. బస్టాండ్‌లో దొంగతనాలు జరగకుండా చూసేందుకు పోలీస్ ఔట్ పోస్టు ఉపయోగపడతుందని అన్నారు. దీనిలో ప్రతి రోజు ఒక కానిస్టేబుల్ విధులు నిర్వహించే విధంగా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. బస్టాండ్‌లో ఎలాంటి గొడవలకు ఆస్కారం లేకుండా పోలీసుల పర్యవేక్షణ ఉంటుందని సిఐ కిరణ్ అన్నారు. డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో అపరిచిత వ్యక్తులు ఎవరైనా సంచరించినట్లయితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. మహిళల పట్ల, విద్యార్థినుల పట్ల అనుచితంగా ప్రవర్తించే ఆకతాయిల ఆట కట్టించేందుకు పోలీస్ ఔట్ పోస్టు దోహదపడుతుందని ఆమె అన్నారు.

## జనక్ ప్రసాద్‌కి సన్మానం



*సత్తుపల్లి, జూలై 27, ప్రభాతవార్త:*
సత్తుపల్లి ఐఎన్‌టియుసి జాతీయ కార్యదర్శి, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా మొదటిసారి కొత్తగూడెం ఏరియాకు వచ్చిన ఐఎన్‌టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో జనక్ ప్రసాద్‌ను కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి ఐఎన్‌టియుసి నాయకులు మరియు కార్యకర్తలు, ఉద్యోగులు పూలమాలలువేసి ఘనంగా శాలువాలతో సత్కరించారు. జనక్ ప్రసాద్ చాలా ఏళ్ల నుండి ఐఎన్‌టియసిలో బాధ్యతలు స్వీకరిస్తున్నందున ఆయనను వేతనాల సలహామండలి చైర్మన్‌గా నియమిచండం పట్ల రాష్ట్ర ఐఎన్‌టియుసి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రెవెన్యూ,సమాచార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ త్యాగరాజన్, సెంట్రల్ కమిటీ నాయకులు అల్బర్ట్, బ్రాంచ్ నాయకులు బట్టి విక్రమార్క, తీగల క్రాంతి కుమార్, రామారావు, ఫిట్ సెక్రటరీ (జేవీఆర్ ఓసీ),నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ (జేవీఆర్ఓసీ, బాలాజీ ఫిట్ సెక్రటరీ (కిష్టారం ఓసీ), జేవీఆర్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సు దర్శన్, రవి శంకర్, ఐవి రెడ్డి, సురేష్, ఇతర ముఖ్యనాయకులు,మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లిబాబు యాదవ్‌ను కలిసిన ప్రభాకర్ యాదవ్

*కామేపల్లి, జూలై 27 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ను వారి స్వగృహంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యువనాయకులు బండారి ప్రభాకర్ యాదవ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. మల్లిబాబు యాదవ్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో యాదవులకు ఏ కష్టం వచ్చినా వెంటనే వారి కష్టాల్లో పాలుపంచుకునే వ్యక్తి అని అదే విధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలు గెలుపొందడంలో యాదవుల ఓట్లు అన్ని కాంగ్రెస్ పార్టీకి పడేలా కృషి చేసిన వ్యక్తి అన్నారు.అంతే కాకుండా జిల్లాలోని ముగ్గురు మంత్రులకు సుపరిచితులుగా ఉన్న వ్యక్తి అని అలాంటి వ్యక్తికి కాంగ్రెస్ ప్రభుత్వం ఖచ్చితంగా రానున్న రోజులలో ఏదైనా కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాల్సిందేనని కోరారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారానికి ధర్నా




*కల్లూరు, జులై 27, ప్రభాతవార్త*
పాఠశాలల్లో విద్యార్థులుక మధ్యాహ్న భోజనాన్ని వడ్డించే సమస్యల పరిష్కారంకై శనివారం కల్లూరు మండల వనరుల కేంద్రం ముందు కార్మికులు శనివారం ధర్నా నిర్వహించారు. ఏఐటియూసి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ధర్నా సందర్భంగా ఏఐటియూసి ఉపాధ్యక్షుడు వేము రాంబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో పెట్టిన పది వేల రూపాయల వేతనం చెల్లించే విధంగా జీవో విడుదల చేసి వంట కార్మికులకు న్యాయం చేయాల్సిందిగా, కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని, మెనూ ఛార్జీలు రూ. 25 వేలకు పెంచాలని, గ్యాస్, వంట సరుకులు ప్రభుత్వమే సరఫరా చేయాలని, రాగిజావ, అల్పాహారం, పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే విడుదల చేయాలని, ఈ నెల 31వ తేదీన మధ్యాహ్న భోజనం వంటలు చేయకుండా ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్‌రావు, మధ్యాహ్న భోజన కార్మికులు పాగా సత్యవతి, రమాదేవి, అప్పమ్మ, పుల్లమ్మ, అనసూర్య, ధనమ్మ, అలివేలు, మారెమ్మ, వెంకట్రావమ్మ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు బీఆర్ఎస్ కార్యకర్తలకు ఇన్సూరెన్స్ భీమా

### బాధితులకు ప్రోసిసింగ్ కాపీలు ఇచ్చిన ఎంపిటిసి



*సత్తుపల్లి, జూలై 27, ప్రభాతవార్త:*
మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు కార్యకర్తలు పార్టీ సభ్యత్వం కలిగి ఉండి గత కొద్ది కాలం క్రితం ప్రమాద వశాత్తు మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులకు భీమా యొక్క ప్రోసిసింగ్ కాపీలను ఎంపిటీసీ సునీతా రాజు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసీ పాలకుర్తి సునీత రాజు మాట్లాడుతూ మృతి చెందిన కార్యకర్తల కుటుంబాల నామినీలకు డెత్ ఇన్సూరెన్స్ ఇప్పించడానికి సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సూచనల మేరకు ఒకొక్కరికీ రూ. 2 లక్షల భీమా చెక్కులను లబ్దిదారులకు ఇప్పించడంలో ఆయన క్రియా శీలకపాత్ర పోషించారని అన్నారు. పథవులు శాశ్వతం కాదని, మనం చేసే మంచే శాశ్వతమని అన్నారు. ముగ్గురు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం గల కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణించగా, వారికి భీమా వచ్చే విధంగా సండ్ర సూచనలతో హైదరాబాదు తెలంగాణ భవన్‌లో ఆముగ్గురు వ్యక్తులు పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయించి రూ. 2 లక్షలు రూపాయల ప్రొసిడింగ్ కాపిలను మృతిచెందిన పిల్లి పీరయ్య, పిల్లి అశోక్ కుమార్, కడారి సుందర్‌రావుల నామినీ లబ్దిదారుకు అందించడం జరిగిందని కిష్టారం ఎంపిటిసి పాలకుర్తి సునీత రాజు అన్నారు.

## నాటి ముఖ్యమంత్రి చంద్రబాబుతో జక్కంపూడి

*తల్లాడ, జులై 27, ప్రభాతవార్త*
2001వ సంవత్సరంలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తల్లాడ గుంటి చెరువులో సభా వేదిక ఏర్పాటు చేయగా సొసైటి చైర్మన్‌గా ఉన్న జక్కంపూడి కృష్ణమూర్తి అన్ని తానై సభ నిర్వహణలో కీలకంగా వ్యవహరించారు. అప్పట్లో జన్మభూమి సభలకు టిడిపి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడమే గాక, చెరువుల్లో మట్టి, పూడిక తొలగింపు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టగా చెరువు ఆవరణలో హెలిప్యాడ్‌తో పాటు వేలాది మందితో బహిరంగ సభ ఏర్పాటు చేయగా జక్కంపూడి వంటి చెత్తే సభ నిర్వహించడమే గాక, మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు అప్పట్లోనే కోట్లాది రూపాయలు మంజూరు చేయాలని నేరుగా ముఖ్యమంత్రి తోనే చర్చించడం చర్చనీయాంశంగా మారింది. పార్టీలో ఒదశలో జిల్లా ప్రచార కార్యదర్శి మరో దఫా జిల్లా ప్రధాన



కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టడంతో చంద్రబాబు కూడా జక్కంపూడిని పేరు పెట్టి పిలిచే పరిస్థితి వచ్చింది.




### సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## జుట్టు కత్తిరించి అవమానపరిచిన ఉపాధ్యాయురాలు సస్పెన్షన్

*కల్లూరు, జులై 27, ప్రభాతవార్త*



కల్లూరు మండల పరిధిలోని పేరువంచ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థుల జుట్టు కత్తిరించి అవమానపరిచిన ఉపాధ్యాయురాలు శిరీషపై విద్యార్థుల తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, ఎంఈఓ దామోదర్ ప్రసాద్ ఫిర్యాదు మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ సస్పెన్షన్ చేసినట్లు ఈ మేరకు ఆదేశాలు అందినట్లు ఎంఈఓ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్థులు సస్పెన్షన్‌కు వెంటనే ఆదేశాలు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



*పెనుబల్లి, జులై 27, ప్రభాతవార్త*
ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. శనివారం ఎంపిడిఓ అన్నపూర్ణ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ సిబ్బందితో కలిసి ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాలలో వైద్య సిబ్బంది బృందాలుగా ఏర్పడి హెల్త్ క్యాంపులు, ఇంటింటి సర్వే, నీటి నిల్వలు తొలగించడం చేయడం జరుగుతుందని, గుర్తించిన జ్వరం కేసులను అవసరమైన రక్త పరీక్షలు చేయించి, ముఖ్యంగా ప్లేట్‌లెట్ కౌంట్ ఇక్కడే ఆరోగ్య కేంద్రంలోనే అందుబాటులో ఉందని, ఎవరూ రక్తపరీక్షలు కొరకు ప్రైవేట్ ల్యాంక్‌లకు వెళ్ళవద్దని, అవసరమైన అన్ని రకాల రక్త పరీక్షలకు మనకు అందుబాటులో ఉన్నాయని, వర్షాలు కురుస్తుండటం వలన సీజనల్‌గా సంక్రమించే వ్యాధులు దోమల ద్వారా, ఈగల ద్వారా ప్రబలే అవకాశం ఉందని, కావున చిన్న, చిన్న జాగ్రత్తలు పాటించి వ్యాధుల బారిన పడకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ప్రకాశరావు, నిర్మలకుమారి, పంచాయితీ సెక్రటరీ మహేష్, ఎఎన్ఎం కుమారి, ఆశా కార్యకర్తలు యశోద కుమారి, నిర్మల, రమాదేవి, నాగలక్ష్మి, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలి

**-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా**

*నేలకొండపల్లి, జూలై 27 (ప్రభాతవార్త):*

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు బిజెపి పార్టీని బలోపేతం చేసేందుకు బిజెపి శ్రేణులు కృషి చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ పిలుపు నిచ్చారు. శనివారం నేలకొండపల్లి నందు మండల బిజెపి పార్టీ కమిటి సమావేశం మండల పార్టీ కమిటి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు అధ్యక్షతన జరిగింది. మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో భారతరత్న, మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ అబ్దుల్‌కలాం వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత అబ్దుల్‌కలాం చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథి నున్నా రవికుమార్ మాట్లాడుతూ రాబోయే రోజులలో బిజెపి పార్టీని



సంస్థాగతం గా బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని ఆయన చెప్పారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అందరూ సిద్ధంగా ఉండాలని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరు స్థానికంగా ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని ఆయన చెప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోయి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన చెప్పారు. కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోడి నేతృత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను బిజెపి శ్రేణులు ప్రజలకు వివరించి వారిని చైతన్య పర్చాలని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు బిజెపి పార్టీ సహ ఇంచార్జ్‌గా పొంగులేటి సుధాకరరెడ్డి నియామకం పట్ల మండల బిజెపి పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు భవనాసి దుర్గారావు, పాలేరు అసెంబ్లీ బిజెపి పార్టీ కన్వీనర్ మేక సంతోష్‌రెడ్డి, నేలకొండపల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్, మండల బిజెపి నాయకులు సూరేపల్లి జానకినరత్నం, కాశంగి వెంకటేశ్వర్లు, సయ్యద్ మోహినుద్దీన్, గెల్లా చక్రపాణి, ఉడుం కాశయ్య, పిట్టల సూరిబాబు, ఇస్లావత్ నాగేశ్వరరావు, కట్ల అప్పారావు, కందరబోయిన గోపి, బాజా రామకృష్ణ, కందికొండ రమణ తదితరులు




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ఐఎఫ్‌టియు మండల సభలను జయప్రదం చేయండి



*నేలకొండపల్లి, జూలై 27 (ప్రభాతవార్త):*

ఈ నెల 29వ తేదీన నేలకొండపల్లి నందు జరుగనున్న ఐఎఫ్‌టియు అనుబంధ తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం మండల 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు పిలుపు నిచ్చారు. శనివారం నేలకొండపల్లి నందు ఈ మహాసభలకు సంబంధించిన పోస్టర్‌లను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు మండల కమిటి అధ్యక్షుడు ఎస్‌కే.యాకూబ్ హుస్సేన్, సంఘం నాయకులు రాజపుత్ర జనార్ధన్‌సింగ్, పగిడికత్తుల సాలయ్య, పెరుమాళ్ళ పిచ్చయ్య, నవిల శ్రీనివాసులు, లక్కం మంగయ్య, పెద్దపాక వెంకన్న, పగిడికత్తుల వెంకటేశ్వరరావు, కొండా దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి రెస్టారెంట్లపై ఆకస్మిక తనిఖీలు

### మూడు రెస్టారెంట్లలో సాంపిల్స్ సేకరణ

**ఫలితాల అనంతరం చర్యలు-ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్**





*సత్తుపల్లి, జూలై 27, (ప్రభాతవార్త):*

సత్తుపల్లి రెస్టారెంట్లలో నిల్వ ఉన్న ఆహార పదార్ధాలు పెడుతున్నారని ఇటీవల వినియోగదారులు గగ్గోలు పెట్టిన సంఘటనల దృష్ట్యా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కిరణ్ కుమార్ శనివారం సత్తుపల్లిలోని పలు రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని పలు రెస్టారెంట్లలో చికెన్, మటన్, ఫిష్, ఇతర రకాల ఆహార పదార్ధాలు నిల్వ ఉంచినవి ప్రజలకు పెట్టి సొమ్ము చేసుకుంటున్నారని, అట్టి ఆహార పదార్ధాలు తిన్నటువంటి వినియోగదారులు అనారోగ్యంపాలవుతున్నారని రెస్టారెంట్ల తీరుపై ఇటీవల సోషల్ మీడియాల్లో జోరుగా ప్రచారం జరిగింది. ఇది కాక జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కిరణ్ కుమార్‌కు ఇక్కడ నుండి పలువురు ఫిర్యాదులు చేయడం జరగడంతో తాను ప్రత్యేకంగా ఈ రెస్టారెంట్లపై తనిఖీ చేయడానికి వచ్చానని, అనుమానంగా ఉన్న కొన్ని ఆహార పదార్ధాల సాంపిల్స్‌ను సేకరించారు.

సత్తుపల్లిలోని బొమ్మరిల్లు రెస్టారెంట్‌లో బిర్యాని రైస్ నమూనాను, లక్ష్మీ రెస్టారెంట్‌లో కారం నమూనాను, మారుతీ రెస్టారెంట్‌లో బిర్యాని రైస్, పెరుగు నమూనాలను సేకరించడం జరిగిందని ఈ రెస్టారెంట్లతో పాటు ప్రభుత్వ బాలుర గిరిజన వసతి గృహంలో కూడా తనిఖీ చేయడం జరిగిందని, హాస్టల్‌లో నిల్వ ఉన్న 12 కేజీల చింతపండును రిటర్న్ చేయాలని సూచించడం జరిగిందని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కిరణ్ కుమార్ ప్రభాత వార్తకు శనివారం రాత్రి తెలిపారు. పై రెస్టారెంట్లలో యాజమాన్యాలకు ప్రమాదకర కెమికల్స్ వాడరాదని, కిచెన్ లోపల పరిసరాలు పరిశుభ్రత పాటించాలని నిర్వాహకులకు సూచించడం జరిగిందని ఆయన అన్నారు. పై రెస్టారెంట్లలో అనుమానిత ఆహారపదార్ధాలను నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపతున్నట్లు తెలిపారు. ల్యాబోరేటరీ నుండి వచ్చే ఫలితాలను బట్టి రెస్టారెంట్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కిరణ్ కుమార్ తెలిపారు. ఇక నుండి రెగ్యులర్‌గా రెస్టారెంట్ల తీరుపై రెగ్యులర్‌గా తనిఖీలు చేపట్టడం జరుగుతుందని ఆహార పదార్ధాల విషయంలో నాణ్యమైన పదార్ధాలు వాడకుండా ప్రజల ఆరోగ్యంపై చలగాటమాడే రెస్టారెంట్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్. కిరణ్ కుమార్ తెలిపారు. నమూనాలు ఫలితాలు 15 రోజుల్లో రానున్నట్లు ఆయన తెలిపారు.

## పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే మంజూరు చేయాలి...



*కామేపల్లి, జూలై 27 (ప్రభాతవార్త):*

ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే మంజూరు చేయాలని పీఆర్టీయు జిల్లా ఉపాధ్యక్షులు కట్టా శేఖర్ ప్రభుత్వాన్ని శనివారం డిమాండ్ చేశారు. పీఆర్టీయు కామేపల్లి మండల క్యాంపెయినింగ్‌లో భాగంగా పొన్నెకల్లు, గరిడేపల్లి, గోవింద్రాల, పాత లింగాల, కొమ్మినేపల్లి, నెమలిపురి, మంగలితండా, బర్లగూడెం తదతర పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బదిలీ అయిన ఉపాధ్యాయులందరిని రిలీవ్ చేయాలని, పీఎస్‌హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేయాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు టైం స్కేల్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుత్తా శ్రీనివాసరావు, గుడిపూడి శ్రీనివాసరావు, పి. రాములు, టి. వెంకన్న, శశికళాధర్, ముజాహిద్, డీవీ సత్యం, కోటేశ్వరమ్మ, నిర్మల, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వర్షపు నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ విడుదల

*కామేపల్లి, జూలై 27 (ప్రభాతవార్త):*





కామేపల్లి పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో దోమల నివారణకు చర్యలను చేపట్టారు. పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ బి. తారాదేవి, పంచాయితీకార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్ సారథ్యంలో పంచాయితీ సిబ్బంది దోమల నివారణకు చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగానే ఫాగింగ్ నిర్వహించారు. వర్షపు నిల్వ నీటి గుంటల్లో దోమల లార్వాలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్‌ను శనివారం విడుదల చేశారు. మంచినీటి వనరుల్లో క్లోరినేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురికి నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది కన్నెబోయిన హన్మంతరావు, పెరుగు శ్రీను, అజ్మీర రమేష్, అజ్మీర నవీన్, అజ్మీర భక్తీయా, శీలపాక శేషయ్య పాల్గొన్నారు.

## త్వరలో పంచాయతీ సర్పంచ్ ఎన్నికలు...

*కామేపల్లి, జూలై 27 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలంతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మళ్ళీ ఎన్నికల కోలాహలం మొదలుకానుంది. ఆగస్టు నెలలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించడంతో ఆశావహుల్లో సందడి నెలకొంది. బీసీ రిజర్వేషన్లపై కమిషన్ రిపోర్ట్ ఇవ్వాలని సూచించారు. కామేపల్లి మండల పరిధిలోని 24గ్రామ పంచాయితీలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొత్తం 1,054 గ్రామ పంచాయితీలున్నాయి.

## బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



*కామేపల్లి, జూలై 27 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలం జోగ్గూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సుదీర్ఘకాలం బాధ్యతయుతంగా, సమర్ధవంతంగా పనిచేసి గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి పాటు పడి బదిలీ అయిన ప్రధానోపాధ్యాయులు గరికపాటి విద్యాసాగర్, సహ ఉపాధ్యాయులు చిలుముల నాగయ్యను గ్రామస్తులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు శనివారం ఘనంగా సన్మానించారు. ఇరువురు ఉపాధ్యాయులకు శాలువా కప్పి సత్కరించి వారి సేవలను కొనియాడి వీడ్కోలు పలికారు. పండుగ వాతావరణంలో నిర్వహించినఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అజ్మీర ఆదిలక్ష్మీ, హెల్పర్ మాలోత్ లైల, పాఠశాల చైర్మన్ జర్పల బద్రి, గ్రామ దీపిక ధారావత్ జ్యోతి, పంచాయితీ సిబ్బంది జర్పల హేమ్లా, జర్పల బాలాజీ, తిలక్, కాంతి, డీలర్ ద్రౌపతి, పాఠశాల హెచ్‌ఎం మున్నా, గ్రామస్తులు జర్పల రవీందర్, రమేష్, అశోక్, వినోద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన లింక్ కెనాల్ పనులు





## ఆగష్టులో సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి సన్నాహాలు

## సీతారామ లింక్ కెనాల్ పనులను పరిశీలించిన మంత్రి

## పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించిన తుమ్మల

**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

సీతారామ లింక్ కెనాల్ పనులు వేగంగా పూర్తిచేసి వైరా రిజర్వాయర్‌లోకి గోదావరి జలాలను తరలించడం ద్వారా రిజర్వాయర్ ఆయకట్టు రైతులకు శాశ్వతంగా సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు వేగంగా జరుగుతున్నాయి. సీతారామ ప్రాజెక్ట్ నుంచి లింక్ కెనాల్ ఏర్పాటు చేసి నాగార్జునసాగర్ ఎడుమ కాలువ ఏన్కూరు సమీపంలోని గోదావరి జలాలను లింక్ చేయడంతో పాటు అక్కడ నుండి వైరా రిజర్వాయర్‌లోకి గోదావరి జలాలను ఆ లింక్ కెనాల్ ద్వారా నింపే బృహత్తర ప్రణాళికను రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రూపొందించి ఆ కార్యచరణను అమల్లోకి తెచ్చారు. కేవలం 70కోట్ల రూపాయల బడ్జెట్‌లో ఈ లింక్ కెనాల్‌ను పూర్తి చేయడం ద్వారా ఒక లక్ష యాభైవేల ఎకరాలకు సాగునీరుతో పాటుగా, వైరా రిజర్వాయర్‌తో సహా అనేక ప్రాంతాలకు తాగునీటి సమస్యను కూడా శాశ్వతంగా పరిష్కరించేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయి. ఆగస్టు 15వ తేదిలోపు వైరా రిజర్వాయర్‌లోకి గోదావరి జలాలను సీతారామ ద్వారా నింపుతామని ఇదివరకే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనేక సందర్భాల్లో ప్రకటించారు. ఆ విధంగా నీటిని రిజర్వాయర్లో నింపే లక్ష్యంతో ఆయన అధికారులను ఉరుకులు పరుగులతో లింక్ కెనాల్ పనులు పూరించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఈ నూతన ఆలోచనకి తగినట్లుగా రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రిగా ఉన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కూడా అవసరమైన చోట 70కోట్ల రూపాయల నిధులను కూడా సకాలంలో మంజూరు చేయించారు. ఈ లింక్ కెనాల్ పనులు పూర్తయి గోదావరి జలాలు, అటు నాగార్జునసాగర్ ఎడమ కాలువకు ఇటు వైరా రిజర్వాయర్‌కు లింక్ ఏర్పడితే లక్షన్నర ఎకరాల్లో వరిసాగుకు డోకా ఉండదు. నాగార్జునసాగర్ ఒకవేళ నిండిన నిండకపోయినా ఈ ప్రాంతంలో గోదావరి జిల్లాలతో ఈ కెనాల్ పరిధిలోని 1,50,000 ఎకరాల్లో వరి రెండు పంటలు పండించుకునే అవకాశం ఉంటుంది.

**– పనుల్లో వేగం పెంచాలి అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం –**

సీతారామ లింక్ కెనాల్ పనులు యుద్ద ప్రాతిపదికన జరగాలని ఇప్పుడు జరుగుతున్న వేగం కంటే ఇంకా పనుల్లో వేగంపెంచాలని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన ఏన్కూరు మండలంలోని ఇమామ్‌నగర్ ప్రాంతంలోని సీతారామ లింకు పనులను పరిశీలించి ఇంకా అవసరమైతే లేబర్‌తో పాటు,మిషన్లు కూడా అవసరమైతే పెంచుకొని పనులు వేగంగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఆగస్టు నెలలో ముఖ్యమంత్రి పర్యటన నాటికి లింక్ కెనాల్ పనులు పూర్తి అయిపోయి ఆయన చేతులు మీదుగా ప్రారంభోత్సవం జరగాలని ఆయన అధికారులకు సూచించారు.అందుకు అనుగుణంగా నిర్దారించుకున్న లక్ష్యానికి ముందే పనులు పూర్తి చేయాలని ఆయన అన్నారు. గోదావరి జలాలతో ఖమ్మం జిల్లా రైతులు పాదాలు కడుగుతానని అదే తన జీవిత లక్ష్యం అని అనేక సందర్భాల్లో చెబుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అందుకు అనుగుణంగానే సీతారామప్రాజెక్టు పనుల విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వేగంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పవచ్చు. అదే సందర్భంలో సాగర్ ఎడమకాలువ పరిధిలోని మధిర నియోజకవర్గం కల్లూరు తదితర ప్రాంతాలు మూడవ జోన్ కింద ఉండగా ఆ ప్రాంతాన్ని ప్రభుత్వం ఏర్పడగానే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈ ప్రాంతాన్ని రెండవ జోన్ కిందకు మార్పు చేస్తూ జీవో తెచ్చారు. దాంతో ఈ ప్రాంత రైతాంగ దశ మారిందని చెప్పవచ్చు. సాగర్ జలాలు ముందుగా ఈ ప్రాంతం రైతులకి అందిన తర్వాతే దిగువకు పోయే విధంగా ఈ మార్పు జరిగింది. అది భట్టి విక్రమార్క ఆయా ప్రాంతాల రైతాంగం తనను కలకాలం గుర్తుపెట్టుకునేలా చేసిన గొప్ప పని అని రైతులు పేర్కొంటున్నారు. ఇది ఇలా ఉంటే ఇప్పుడు సీతారామ లింక్ కెనాల్ ఏర్పాటు చేసి రెండవ జోన్‌కి పూర్తిస్థాయి నీరందించే శాశ్వత పరిష్కారం చూపించే ప్రక్రియ వేగంగా పూర్తి కావస్తుండడం ఈ ప్రాంతం రైతాంగం చేసుకున్న గొప్ప అదృష్టంగా చెప్పవచ్చు. గోదావరి జలాలు లింక్ అయితే ఈ ప్రాంత రైతాంగానికి నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం అయినట్లే ఈ ప్రాంతం గోదావరి జలాలతో సస్యశ్యామలం అవుతుందని చెప్పవచ్చు. శనివారం లింక్ కెనాల్‌ను పరిశీలించిన మంత్రి తుమ్మల వెంట రాష్ట్ర గిడ్డంగుల సంస్థ అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు, నీటి పారుదల శాఖ అధికారులు, జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కార్పొరేటర్ వడ్డెబోయిన నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాలను తనిఖీ చేసిన ఐటిడిఏ పీవో

**భద్రాచలం, ప్రభాతవార్త :**



పునరావాస కేంద్రంలోని ముంపు కుటుంబాల ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అన్నారు. శనివారం ముంపుకు గురైన కొత్త కాలనీ, ఏఎంసీ కాలనీ, అశోక్‌నగర్, ప్రజలను నన్నపనేని మోహాన్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పునరావాస కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పునరావాస కేంద్రంలోని కుటుంబాలకు నాణ్యమైన ఆహారం అందించాలని అన్నారు. ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ పరిశుభ్రత పాటించాలని, ఆరోగ్య క్యాంపులు నిర్వహిస్తూ ఆరోగ్య పరిరక్షణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. సురక్షిత మంచినీరు సరపరా చేయాలని ఆదేశించారు. ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, విద్యుత్ అధికారులకు సూచించారు. వరద పూర్తిగా తగ్గి సాధారణ పరిస్థితి ఏర్పడే వరకు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని ప్రజలకు భరోసా కల్పించారు. పరిసర ప్రాంతాల్లో పారిశ్ధ్య కార్యక్రమాల నిర్వహణను పరిశీలించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ ఈవోకు సూచించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణ బాగా చేస్తున్నారని ఈవోను , సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలలో రెవెన్యూ ఆరై నరసింహారావు, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కేసుల విచారణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్

**ఖమ్మం లీగల్, జులై 27, ప్రభాతవార్త:**

న్యాయస్థానాల్లో జరుగుతున్న కేసుల విచారణ ప్రక్రియలో వీడియోకాన్ఫరెన్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం న్యాయమూర్తి పోలీస్, ఎక్సైజ్, జైలు అధికారులు న్యాయమూర్తులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నాన్‌వెలబుల్ వారెంట్ల అమలు నిమిత్తం పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కోర్టులు జారీ చేసిన నాన్‌బెయిల్‌బుల్ వారెంట్లను పోలీసులు సకాలంలో అమలు చేసి కేసుల సత్వర విచారణకు సహకరించాలని అన్నారు. జైళ్లలో మగ్గుతున్న విచారణ ముద్దాయిల కేసుల్లో సంబంధిత పోలీసు అధికారులు సత్వరం చార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. విచారణ ముద్దాయిల కేసులకు సత్వర ప్రాధాన్యత ఇవ్వాలనే సుప్రీంకోర్టు ఉత్తర్వులను ఉటంకించారు. కె.ఉమాదేవి, కె.దీప, బి.రజిని, వై.బిందుప్రియలతో పాటు పోలీస్ ఎక్సైజ్, జైలు అధికారులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంత ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలివెళ్ళండి

## -జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్

**భద్రాచలం, ప్రభాతవార్త :**





గోదావరి వరద ఉధృతి పెరగడంతో వరద ముంపునకు గురయ్యే కొత్తకాలనీ, ఏఎంసీ కాలనీ, అశోక్‌నగర్ కాలనీ గ్రామాల ప్రజలను ఇండ్లను ఖాళీ చేయించి నన్నపనేని పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పర్యవేక్షణలో అధికారులు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వరద ముంపుకు గురయ్యే కాలనీల ప్రజలు వరద ముంపు గమనించి కంట్రోల్ రూంకు ఫోన్ చేసి సమాచారం అందించాలని, వెంటనే ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం సహాయంతో ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరగకుండా జాగ్రత్త పడవచ్చునని సూచించారు. గోదావరి వరద పెరుగుతున్నందున, ఎటపాక వాగు గత 20 రోజుల నుంచి మూసివేయడం వలన భద్రాచలం చుట్టుపక్కల గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గాను తూరుబాక వాగు, వెనుకకు తట్టి కొత్త కాలనీ వాగులోకి కలవడంతో భారీగా గోదావరి వరద పెరుగుతుందని, కొత్త కాలనీ వాగుకు దాదాపు 190 హచ్‌పీ మోటార్స్ బిగించిన కూడా వాటి సామర్థ్యం దాటి నీరు చేరుకుందని, ఈ నీటి మునగ ఇంకా రెండు మూడు రోజులు ఉండే అవకాశం ఉందని అన్నారు. రాబోయే రెండు రోజులు భారీ వర్ష సూచనల కారణంగా పరిసర ప్రాంతాలైన కొత్తకాలనీ, అశోక్‌నగర్‌కా లనీ, ఏఎంసీ కాలనీ వాసులు పరిస్థితిని అర్థం చేసుకుని లోతట్టు ప్రాంత వాసులు ఎగువ సురక్షిత ప్రాంతాలైన నన్నపనేని స్కూల్ నందు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలి వెళ్ళాలని కోరారు. కావున ప్రజలందరూ రెవెన్యూ, పంచాయతీ సిబ్బందికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు, ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం కమాండర్ భూపేంద్రరావు, పంచాయతీ ఈవో శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.